విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :8 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | బుధవారం 3 జూన్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




## రుద్రమ్-2 క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన రక్షణశాఖ


- అత్యంత కచ్చితత్వంతో లక్ష్య ఛేదన
- సుఖోయ్-30 ఎంకెఐ యుద్ధ విమానం నుంచి రుద్రమ్-2 క్షిపణి ప్రయోగం
- అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించిన క్షిపణి



## బ్లాక్ అండ్ వైట్ సూట్ వేసుకోవడానికి కారణం ఇదే

- డ్రెస్‌కోడ్‌పై సీఎం విజయ్ క్లారిటీ!
- ముఖ్యమంత్రి అయ్యాక విజయ్ తొలి బహిరంగ సభ
- డీఎంకే దుష్ట శక్తి, అన్నాడీఎంకే పతనమైన శక్తి అంటూ ప్రతిపక్షాలపై సీఎం ఫైర్!
- తమిళనాడు ప్రజలు తనను కేవలం ముఖ్యమంత్రిని చేయలేదు
- రాష్ట్రానికి 'ప్రథమ సేవకుడిని' చేశారు

# పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి



- గోదావరి పుష్కరాలు.. 525 పుష్కర ఘాట్లు
- రూ. 3 వేల కోట్లతో వివిధ అభివృద్ధి పనులు
- సీఎం చంద్రబాబు అధికారులకు అదేశాలు

**అమరావతి**

గోదావరి పుష్కరాల కోసం రాష్ట్రంలోని పోలవరం, ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పుష్కరాల పనులు జిల్లాల్లో 525 ఘాట్లను పుష్కరాల కోసం సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. గోదావరి పుష్కరాలు 2027 నిర్వహణపై మంగళవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు వివిధ శాఖలతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అఖండ గోదావరి అభివద్ధి ప్రాజెక్టు సమగ్రంగా ఉండాలి. అత్యంత ప్రతిష్టాత్మకంగా గోదావరి పుష్కరాలను నిర్వహించేందుకు అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలి. 2027 గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తి చేసి జాతికి అంకితం చేసేలా చర్యలు. ఇటీవల ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి చేసిన సూచనల్ని పరిగణనలోకి తీసుకుని పనులు చేపట్టాలి. పుష్కరాల నిర్వహణతో పాటు రాజమహేంద్రవరం లాంటి నగరం ఓ మెగాసిటీగా అభివద్ధి అయ్యేలా వివరాలు 2లో..



## కేరళ పర్యటనకు పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్

### ప్రతిష్టాత్మక అవార్డు అందుకోనున్న మంత్రి

**అమరావతి**

'బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్'గా ఆంధ్రప్రదేశ్ ఎంపికైన నేపథ్యంలో గురువారం కేరళలో నిర్వహించనున్న కార్యక్రమంలో జీటీఎం ఎక్స్ పో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రతిష్టాత్మక అవార్డు అందుకోనున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం ఆయన కేరళ బయలుదేరి వెళ్లారు. కూటమి వివరాలు 2లో..

## కేంద్రం తెచ్చిన మార్పులు.. ఏపీకి ఇబ్బందులు

లాటరైట్ మైన్ వర్గీకరణలో జరిగిన మార్పులపై స్పందించాలి

కేంద్రం గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి సీఎం చంద్రబాబు లేఖ





## కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా సిద్ధరామయ్య నియామకం

### సీడబ్ల్యూసీ సభ్యుడిగా సిద్ధరామయ్యను నియమించిన అధిష్ఠానం

కర్ణాటక సీఎం పదవికి రాజీనామా చేసిన సిద్ధరామయ్యకు కాంగ్రెస్ పార్టీ కీలక పదవి ఇచ్చింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సభ్యుడిగా నియమించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు.



## తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదు



- తెలంగాణ కాంగ్రెస్ నేతలపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆగ్రహం
- రాష్ట్రానికి అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదని ధ్వజం
- తెలంగాణలో ప్రజలు నమ్మేవరకు పనిచేస్తామని ప్రకటన
- తెలంగాణలో జనసేన ఉంటుంది – మేం పోటీచేసి తీరుతాం
- 2029 ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తుందని ప్రకటన
- బీజేపీ తనతో కలిసి వస్తుందో లేదో తెలియదని వెల్లడి
- జాతీయ పార్టీ కాంగ్రెస్ ప్రాంతీయ వాదం మాట్లాడవచ్చా



## 'మక్కల్ శక్తి అయ్యక్కం' అన్నామలై కొత్త పార్టీ పేరు ఇదేనా?

- పుట్టినరోజు నాడే ముహూర్తమా?
- అన్నామలై కొత్త పార్టీని పెట్టబోతున్నట్లు తమిళనాడులో జోరుగా ప్రచారం
- తన పుట్టిన రోజు నాడు కొత్త పార్టీని స్థాపిస్తారని ఊహాగానాలు
- మరో రెండు రోజుల్లో రానున్న క్లారిటీ

## దేశ ప్రగతికి ఆరోగ్య సంరక్షణే కేంద్ర బిందువు

- ఎన్టీఆర్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్
- పలువురు విద్యార్థులకు పట్టాలు ప్రదానం
- అందరికీ సమానంగా చేరువయ్యే వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోంది
- వైద్య రంగానికి విశిష్ట సేవలను యూనివర్సిటీ అందించింది



**విజయవాడ**

ఆరోగ్య సంరక్షణ దేశ ప్రగతికి కేంద్ర బిందువుగా మారిందని, నాణ్యమైన, అందుబాటులో ఉండే, అందరికీ సమానంగా చేరువయ్యే వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోం దని రాష్ట్ర గవర్నర్, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం కులపతి జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 29వ, వివరాలు 2లో..

## భారత్-నేపాల్ సరిహద్దు వివాదం

- మూడో పక్షం జోక్యానికి నో ఛాన్స్?
- నేపాల్‌తో బార్డర్ విషయంపై స్పందించిన భారత్
- పొరుగు దేశం నేపాల్‌తో సరిహద్దు వివాదాల పరిష్కారానికి తృతీయ పక్షాలు అవసరం లేదని వెల్లడి
- ఇరు దేశాల ద్వైపాక్షిక యంత్రాంగాలు ఉన్నాయన్న ఇండియా



# 'మక్కల్ శక్తి అయ్యక్కం'

# అన్నామలై కొత్త పార్టీ పేరు ఇదేనా?



తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె. అన్నామలై కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ఆ రాష్ట్రంలో జోరుగా ప్రచారం జరుగుతోంది. కాషాయ పార్టీని వీడి తన పుట్టిన రోజున (జూన్ 4న) అన్నామలై 'మక్కల్ శక్తి అయ్యక్కం' పేరిట కొత్త పార్టీని స్థాపించబోతున్నట్లు తమిళనాడు చర్చ మొదలైంది. అన్నామలై బీజేపీలో అసంతృప్తితో ఉన్నారని వస్తున్న ఊహాగానాల నడుమ ఈ వార్తలు వెలువడ్డాయి. అయితే ఇదే విషయంపై అన్నామలైను చెన్నై విమానాశ్రయంలో మీడియా ప్రశ్నించగా, రెండు రోజుల్లో తన వైఖరిని స్పష్టం చేస్తానని సమాధానమిచ్చారు. దీంతో అన్నామలై విజయ్‌లా కొత్త పార్టీ పెడతారా? లేదంటే బీజేపీలోనే కొనసాగుతారా? అనే విషయం మరికొద్ది రోజుల్లో తేలిపోనుంది.

తమిళనాడులో మరోసారి రాజకీయ ఉత్కంఠ

ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు త్రిభాషా విధానాన్ని అమలు చేయడంపై సీబీఎస్ఈ చేసిన ప్రకటనను అన్నామలై వ్యతిరేకించడం, ఆ నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయడం వంటి అంశాలు ఆయన తన సొంత పార్టీని ప్రారంభించేందుకు సన్నద్ధమవుతూ కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారనే ఊహాగానాలకు మరింత ఆజ్యం పోశాయి. దీంతో తమిళనాడులో మరోసారి రాజకీయ వేడి రాజుకుంది.

**డీఎంకేపై దూకుడుగా**

2021లో తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అన్నామలై అప్పటి అధికార డీఎంకే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ అనేక సమావేశాలు నిర్వహించారు, అలాగే 'ఎన్ మణ్ ఎన్ మక్కల్' (నా నేల, నా ప్రజలు) పేరిట పాదయాత్ర చేశారు. డీఎంకే ప్రభుత్వంలో అవినీతి జరుగుతోందంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ విమర్శలు ప్రజల్లో బాగా చర్చనీయాంశం అయ్యాయి. దీని ఫలితంగా అన్నామలైపై డీఎంకే పరువునష్టం దావా కూడా వేసింది. 2021లో జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం టీటీవీ దినకరన్, మాజీ ముఖ్యమంత్రి ఓ. పన్నీర్‌సెల్వంలను అన్నాడీఎంకేలోకి తీసుకురావడంలో కూడా అన్నామలై కీలక పాత్ర పోషించారు.

**బీజేపీతో విభేదాలు ఎప్పుడు మొదలంటే?**

2026 తమిళనాడు శాసనసభ ఎన్నికలకు ముందు అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకోవాలని బీజేపీ నిర్ణయించింది. ఆ సమయంలో అన్నామలైని తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించింది. నైనార్ నాగేంద్రన్‌ను కొత్త బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించింది. తన స్థానంలో నాగేంద్రన్‌ను రాష్ట్ర బీజేపీ చీఫ్‌గా నియమించినప్పటి నుంచి ఆయన బీజేపీతో అంటీముట్టనట్లుగా వ్యహరిస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొనట్లేదు. ఈ అంతర్గత విభేదాలకు నిదర్శనంగానే ఇటీవల జరిగిన తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయకూడదని అన్నామలై నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అన్నామలై పోటీ చేయాలని బీజేపీ జాతీయ నాయకత్వం పదేపదే పట్టుపట్టినప్పటికీ, ఆయన ఆ అభ్యర్థనను పూర్తిగా తిరస్కరించారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి మూడో స్థానానికి పరిమితం అయ్యింది. బీజేపీ కేవలం ఒక్క నియోజకవర్గంలో మాత్రమే విజయం సాధించింది. ఈ నేపథ్యంలో అన్నామలై తన పుట్టినరోజున (జూన్ 4వ తేదీన) 'మక్కల్ శక్తి అయ్యక్కం' అనే తాత్కాలిక పేరుతో ఒక కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించనున్నారని గత వారం రోజులుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే అన్నామలైకి పార్టీలో మరింత కీలకమైన బాధ్యతలు అప్పగించే అవకాశం ఉండడంతో ఆయన పార్టీని వీడే అవకాశం లేదని బీజేపీకి చెందిన ఒక వర్గం తెలిపింది. విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగంకు ప్రత్యామ్నాయంగా అన్నామలై కొత్త పార్టీని స్థాపించాలని కోయంబత్తూరులోని ఆయన మద్దతుదారులలో కొందరు అభిప్రాయపడుతున్నారు. కోయంబత్తూరు వీధుల్లో అన్నామలై ఫొటోలతో ఉన్న పోస్టర్లను పెట్టారు.

**మంచి ఉద్యోగాన్ని వదులుకుని!**

ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసిన అన్నామలై కొన్నేళ్ల క్రితం బీజేపీలో చేరారు. అనతి కాలంలో పార్టీపై పట్టు సాధించి తమిళనాడు బీజేపీ యూనిట్‌కు అధ్యక్షుడు అయ్యారు. ఆ తర్వాత విపక్షాలను ఎండగడుతూ పార్టీని ముందుకు తీసుకెళ్లారు. అయితే తాజాగా ఆయన కాషాయ పార్టీని వీడనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒక వేళ అన్నామలై బీజేపీని వీడితే ఆ పార్టీని చాలా నష్టమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# 'బ్లాక్ అండ్ వైట్ సూట్ వేసుకోవడానికి కారణం ఇదే'

ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న హార్స్ ట్రేడింగ్ ఆరోపణలను తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తీవ్రంగా ఖండించారు. అసలు డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలే తెరవెనుక చేతులు కలిపి తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కుట్రలు చేశాయని ఆరోపించారు. మే 10న తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం విజయ్ తొలిసారిగా తిరుచ్చిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీపై, ప్రభుత్వంపై నిరంతరం విమర్శలు గుప్పిస్తున్న డీఎంకేపై విజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎంకే అనుసరిస్తున్న 'కుటుంబ రాజకీయాల' వల్లే ఆ పార్టీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసిందని ఎద్దేవా చేశారు. తమిళనాడు ప్రజలు తనను కేవలం ముఖ్యమంత్రిని చేయలేదని, రాష్ట్రానికి 'ప్రథమ సేవకుడిని' చేశారని భావోద్వేగంగా పేర్కొన్నారు. డీఎంకే తమను ఎంతగా వ్యతిరేకిస్తే అది రాబోయే రోజుల్లో తమ పార్టీకే రాజకీయంగా మరింత మేలు చేకూరుస్తుందని విజయ్ ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఎఖ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న విపక్షాల తీరును తప్పుపట్టారు. ఎన్నికల్లో కులం, మతం, ఓటుకు నోటు వంటి అడ్డంకులను తమ పార్టీ బద్దలు కొట్టిందని తెలిపారు.

**సూట్ ఎందుకంటే?**



తమిళనాడు ఎన్నికల్లో ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి అయ్యాక విజయ్ బ్లాక్ అండ్ వైట్ సూట్‌లోనే కనిపిస్తున్నారు. ఆయన అన్ని అధికారిక కార్యక్రమాలకు ఆ డ్రెస్? కోడ్?లోనే హాజరవుతున్నారు. అయితే ఈ సభకు మాత్రం విజయ్ సూట్?లో కాకుండా వైట్ ఔట్?ఫిట్?లో వచ్చారు. దీంతో 'బహిరంగ సభకు సూట్‌లో ఎందుకు రాలేదు?' అని ఒకరు అడిగారు. దీనికి విజయ్ జవాబిచ్చారు. ఆయన ఎందుకు బ్లాక్ అండ్ వైట్ సూట్ ధరిస్తున్నారో స్పష్టతనిచ్చారు. తాను అన్ని విషయాల్లో పారదర్శకంగా, నిరాడంబరంగా ఉంటానని చెప్పేందుకే అలా వైట్ అండ్ బ్లాక్ సూట్ వేసుకుంటున్నట్లు చెప్పారు. అలాగే అది ఉన్నతాధికారులు మాత్రమే వేసుకునే డ్రెస్ కోడ్ కాదు కదా? అంటూ సరదాగా అన్నారు.

**డీఎంకే రియాక్షన్!**

విజయ్ ఆరోపణలపై డీఎంకే స్పందించింది. ఆయన ఇంకా ఎన్నికల ప్రచారం మూడ్?లోనే ఉన్నారని, రాష్ట్రానికి బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి మూడ్?లోకి రావాలని డీఎంకే నాయకుడు డాక్టర్ ఎజిలన్ నాగనాథన్ ఎద్దేవా చేశారు. తిరుచ్చి బహిరంగ సభలో టీవీకే అధినేత విజయ్ ప్రసంగం తర్వాత ఆయన తమిళనాడు ముఖ్యమంత్రిగా మాట్లాడుతున్నారా? లేదా ఒక పార్టీ నాయకుడిగా మాట్లాడుతున్నారా? అనే విషయం ప్రజలను గందరగోళానికి గురిచేసిందని ఆయన పేర్కొన్నారు. "ముఖ్యమంత్రి విజయ్ ఇంకా ప్రచార ధోరణిలోనే ఉన్నారు. ఆయన ప్రతిపక్ష పార్టీ నాయకుడిగానో లేదా రాజకీయ పార్టీ నాయకుడిగా ఉన్నట్లు కనిపిస్తోంది. కానీ విజయ్ ముఖ్యమంత్రి ధోరణిలోకి మారాలి. ప్రజలు ఆయనకు ఓటు వేసి పూర్తి అధికారాన్ని ఇచ్చారు. ఆ అధికారంతో తమిళనాడు ప్రజల కోసం ఏమి చేస్తారో చెప్పాలి. దానికి బదులుగా, ఆయన అధికారంలోకి రాకముందు ఉపయోగించిన అవే ఉపన్యాసాలు, ఎన్నికల వ్యూహాలను పునరావృతం చేస్తున్నారు" అని సోమవారం చెన్నైలో మీడియా సమావేశంలో అన్నారు.

# భారత్-నేపాల్ సరిహద్దు వివాదం

నేపాల్, భారత్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న సరిహద్దు వివాదాల పరిష్కారానికి చైనా, యూకేల ప్రమేయం ఉండాలని నేపాల్ ప్రధాని బాలేంద్ర షా చేసిన వ్యాఖ్యలపై ఇండియా స్పందించింది. నేపాల్‌తో ఉన్న సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడంలో తృతీయ పక్షాల పాత్రను భారత్ తిరస్కరించింది. సరిహద్దు సమస్యకు సంబంధించిన అన్ని అంశాలను పరిష్కరించుకోవడానికి ఇరు పక్షాలు ద్వైపాక్షిక యంత్రాంగాలను ఏర్పాటు చేసుకున్నాయని తెలిపింది. భారత్- నేపాల్ బార్డర్‌లో దాదాపు 98 శాతం గుర్తించామని పేర్కొంది. ఈ మేరకు వారాంతపు ప్రెస్ మీట్‌లో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వ్యాఖ్యానించారు. "సరిహద్దు విషయాలకు సంబంధించిన అన్ని అంశాలను పరిష్కరించుకోవడానికి భారత్, నేపాల్ కృషి చేస్తున్నాయి. అందుకోసం ఇరుదేశాలు ద్వైపాక్షిక యంత్రాంగాలను ఏర్పాటు చేసుకున్నాయి. భారత్- నేపాల్‌ల మధ్య సరిహద్దు సమస్య పరిష్కారంలో విషయంలో ఏ మూడో పక్షానికీ తావులేదు. ఇరుదేశాల సరిహద్దుకు సంబంధించి నేపాల్ ప్రధాని బాలేంద్ర షా చేసిన వ్యాఖ్యలను, అలాగే ఈ విషయంపై నేపాల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ప్రకటనను పరిశీలించాం. భారత్-నేపాల్ సరిహద్దులో దాదాపు 98 శాతం గుర్తించాం. కొన్ని అపరిష్కృత విభాగాలు ఉన్నాయి. గండక్ నది ప్రవాహ మార్గం మారడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా ప్రస్తుతం సంయుక్తంగా మ్యాపింగ్ చేస్తున్న సరిహద్దులోని గుర్తించిన విభాగాల్లో ఆక్రమణలు, నో మ్యాన్స్ ల్యాండ్‌లోకి చొరబాటు కేసులు కూడా ఉన్నాయి." ఈయూ-పాకిస్థాన్ వ్యూహాత్మక చర్చల 8వ రౌండ్ అనంతరం జారీ చేసిన సంయుక్త పత్రికా ప్రకటనలో జమ్ముకశ్మీర్‌కు



సంబంధించిన ప్రస్తావనలను తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి హక్కు లేనివారు భారతదేశ అంతర్గత వ్యవహారాలపై వ్యాఖ్యానించకుండా ఉండాలని తెలిపారు. కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లద్ధాఖ్ భారత్‌లో అంతర్భాగమని, అవి దేశం నుంచి విడదీయరానివని పేర్కొన్నారు.

**చర్చలు, దౌత్యం ద్వారానే శాంతి : రణధీర్ జైస్వాల్**

లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడులపైనా రణధీర్ జైస్వాల్ స్పందించారు. భారత్ పశ్చిమాసియా ప్రాంతంలోని పరిణామాలను నిశితంగా గమనిస్తోందన్నారు. శాంతి, స్థిరత్వం కోసం చర్చలు, దౌత్యమే మార్గమని తాము చెబుతూనే ఉన్నామని స్పష్టం చేశారు. మరోవైపు, అమెరికాలో అక్రమంగా నివసిస్తూ వాణిజ్య ట్రక్ డ్రైవర్లుగా పనిచేస్తున్న 30 మంది భారతీయులను అక్కడి అధికారులు అరెస్టులు చేయడంపైనా వివరణ ఇచ్చారు. భారత్ అక్రమ వలసలను ఏ విధంగానూ సమర్థించదని గుర్తు చేశారు. బహిష్కరణ కేసులు తమ దృష్టికి వచ్చినప్పుడల్లా అమెరికాకు సహకరిస్తామని చెప్పారు. అలాగే భారత్, బంగ్లాదేశ్‌లు 54 నదులను పంచుకున్నాయని చెప్పారు. ఈ నదులన్నింటికీ సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ఇరు దేశాల వద్ద ఒక ఉమ్మడి నదుల కమిషన్, ఒక వ్యవస్థీకృత ద్వైపాక్షిక యంత్రాంగం ఉందని వెల్లడించారు. వెనిజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ భారత పర్యటన గురించి వివరాలకు పంచుకున్నారు రణధీర్ జైస్వాల్. ఆమె జూన్ 1న జరగాల్సిన అంతర్జాతీయ బిగ్ క్యాట్స్ అలయన్స్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు భారత పర్యటనకు రావాల్సి ఉండగా, అది వాయిదా పడిందని వెల్లడించారు. ఇప్పుడు డెల్సీ రోడ్రిగ్జ్ జూన్ 3- 7 వరకు భారత్‌లో అధికారిక పర్యటన చేస్తారని తెలిపారు. తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగ్జ్ గతంలో వెనిజువెలా విదేశాంగ మంత్రిగా, ఆ దేశ ఉపాధ్యక్షురాలిగా పలుమార్లు భారత్‌లో పర్యటించారని చెప్పారు. ఇది ఆమె ఆరో భారత పర్యటనని పేర్కొన్నారు. "ఈ పర్యటన సందర్భంగా తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగ్జ్ ప్రధాని మోదీతో చర్చలు జరుపుతారు. భారత్- వెనిజువెలా సంబంధాలపై ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అలాగే ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు, ఔషధాలు, ఆరోగ్య సంరక్షణ, రవాణా, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాల్లో మరింత సహకారానికి మార్గాలను అన్వేషిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా మోదీ, రోడ్రిగ్జ్ భారతదేశంలోని పలు ప్రాంతాలను సందర్శిస్తారు. ఇంధనం, పెట్టుబడుల విషయంలో భారత్ వెనిజువెలాకు ఒక ముఖ్యమైన భాగస్వామి. భారత ప్రభుత్వ రంగ సంస్థలు వెనిజువెలా ఇంధన రంగంలో గణనీయమైన పెట్టుబడులు పెట్టాయి. అవి తమ ఉనికిని మరింత పటిష్ఠం చేసుకోవడానికి అవకాశాల కోసం అన్వేషిస్తున్నాయి" అని రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.

## రుద్రమ్-2 క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన రక్షణశాఖ



స్వదేశీ రక్షణ రంగంలో భారత్ మరో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఓ), వైమానిక దళం సంయుక్తంగా 'రుద్రమ్-2' క్షిపణిని విజయవంతంగా పరీక్షించాయి. గగనతలం నుంచి ఉపరితల లక్ష్యాలను ఛేదించే ఈ క్షిపణిని సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానం నుంచి ప్రయోగించినట్లు రక్షణశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జరిపిన పలు రకాల పరీక్షల్లో రుద్రమ్?-2 క్షిపణి అన్ని ప్రమాణాలను అందుకున్నట్లు వెల్లడించారు. క్షిపణి ప్రయోగం తర్వాత మార్గాన్ని స్వయంగా నిర్ణయించుకుని అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించినట్లు పేర్కొన్నారు. ఒడిశాలోని చాందీపుర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లో ఈ పరీక్షను నిర్వహించారు. క్షిపణి ప్రయోగం విజయవంతం కావడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. డీఆర్?డీఓ, వైమానిక దళం, క్షిపణి తయారీలో పాలుపంచుకున్న ఇతర సంస్థలను ఆయన ప్రశంసించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

## రెండు బస్సులు ఢీకొని ఏడుగురు మృతి!

గుజరాత్ సూరత్ జిల్లాలోని బర్డోలి తహసీల్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గుజరాత్-మహారాష్ట్ర రహదారిపై రెండు బస్సులు ఢీకొనడంతో ఏడుగురు మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు.

**ప్రమాదం ఎలా జరిగింది?**

మరోవైపు, ప్రమాదానికి సంబంధించిన వివరాలను సూరత్ రూరల్ ఐజీ ప్రేమ్ వీర్ సింగ్ వెల్లడించారు. "బర్డోలీ నుంచి వ్యారా వైపు వెళ్లే మార్గంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న ఒక బస్సు స్టీరింగ్ పై నియంత్రణ కోల్పోవడంతో డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న మరో బస్సును ఢీకొట్టింది. ఫలితంగా ఒక బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. గాయపడిన వారిని బర్డోలీలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి పంపాం" అని ప్రేమ్? వీర్? తెలిపారు.

**ఈ దుర్ఘటనపై విచారం వ్యక్తం చేసిన ప్రధాని**

మరోవైపు, ప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ఎక్స్-గ్రేషియా ప్రకటించారు. "గుజరాత్‌లోని సూరత్ జిల్లాలో జరిగిన దుర్ఘటన చాలా బాధాకరం. ఈ కష్టసమయంలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడిన వారు వీలైనంత త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి, అధికారులు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారు" అని మోదీ ఎక్స్? పోస్ట్‌లో పేర్కొన్నారు.

**ప్రాణనష్టం జరగడం హృదయ విదారకరం : రాష్ట్రపతి**

గుజరాత్ రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం అత్యంత హృదయ విదారకమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. "సూరత్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం జరిగిందన్న వార్త అత్యంత హృదయ విదారకం. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ముర్ము ఎక్స్?లో పోస్ట్ చేశారు.

**వెంటనే స్పందించిన పోలీసులు**

అయితే, ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే బర్డోలి అగ్నిమాపక శాఖ బృందం, స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం, ఘటనా స్థలంలో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి దర్యాప్తు జరుగుతుందని అధికారులు తెలిపారు. సూరత్ రూరల్ ఎస్పీ రాజేశ్? గధియా మాట్లాడారు. "ఈ రోజు సాయంత్రం సుమారు 4:00 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఇందులో రెండు మహారాష్ట్ర ప్రభుత్వ బస్సులు, నీటి ట్యాంకర్‌ను లాగుతున్న ఒక ట్రాక్టర్‌తో సహా మూడు వాహనాలు పాలుపంచుకున్నాయి. బస్సుల్లో ఒకటి సూరత్ నుంచి మహారాష్ట్రలోని ధూలే వైపు ప్రయాణిస్తోంది. బర్డోలి, వ్యారా మధ్య ప్రయాణిస్తున్నప్పుడు, బస్సు ముందు వెళ్తున్న ఒక నీటి ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఆ సమయంలో బస్సు అదుపుతప్పి డివైడర్‌ను దాటి, ఎదురుగా వస్తున్న వాహనాల లేన్‌లలోకి దూసుకెళ్లింది. ఫలితంగా అది మహారాష్ట్రలోని చాలిస్‌గావ్ నుంచి సూరత్ వైపు ప్రయాణిస్తున్న బస్సును ఢీకొట్టింది. దీంతో ఒక బస్సు రోడ్డు పక్కన ఉన్న లోతట్టు ప్రాంతంలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. అనంతరం కొద్దిసేపటికే మంటలు చెలరేగి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు" అని ఎస్పీ తెలిపారు.

## దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి



**కోల్ కత్తా :** పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కోల్‌కతాలో తాను చేపట్టబోయే ధర్నాను అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి అంటూ పోలీసులకు బహిరంగంగా సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల తదనంతర హింసకు వ్యతిరేకంగా, అలాగే తన మేనల్లుడు, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడిని నిరసిస్తూ మమతా బెనర్జీ ఒక భారీ నిరసన ప్రదర్శనకు పిలుపునిచ్చారు. అయితే ఈ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో దీదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా మేము కచ్చితంగా ధర్నా నిర్వహించి తీరుతాం. మీ చేతనైతే నన్ను అరెస్ట్ చేసుకోండి" అని సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో మమతా బెనర్జీ స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితులు మరింత దిగజారాయని, ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య బతుకుతున్నారని ఆమె ఆరోపించారు. పోలీసులు కావాలనే తమ టీఎంసీ పార్టీని బలహీనపరిచేందుకు, దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవలి ఎన్నికల తర్వాత తమ పార్టీకి చెందిన దాదాపు 12 మంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది మందిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆమె ఈ సందర్భంగా వెల్లడించారు. కొంతమంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడినా.. అది టీఎంసీని మరింత బలంగా పునర్నిర్మించడానికే ఉపయోగ పడుతుందని వ్యాఖ్యానించారు. కోల్‌కతాలో శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తే.. ఈ పోరాటాన్ని దేశ రాజధాని ఢిల్లీకి సైతం తీసుకెళ్లడానికి తాను సిద్ధంగా ఉన్నానని మమతా బెనర్జీ హెచ్చరించారు.

# పర్యావరణ పరి రక్షణ పై విద్యార్థులలో అవగాహన కలిగించాలి.

## జూన్ 5 న అన్ని పాఠశాలల్లో విస్తృతంగా మొక్కలు నాటాలి కలెక్టర్ విజయ క్రిష్ణన్.






**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 02:** భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, పచ్చని వాతావరణాన్ని అందించాలంటే చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరి రక్షణ పై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. 46 పాఠశాలల్లో గుంతలు తవ్వి మొక్కలు నాటాలని అందులో 43 పాఠశాలలు రూరల్ మండలాల్లోనూ మూడు పాఠశాలలు అర్బన్ మండలం లోనూ ఉన్నాయన్నారు. ఎన్ ఆర్ వి జి ఎస్ సహాయముతో మొత్తము గుంతలు తవ్వాలని 46 స్కూల్ ప్రిన్సిపల్, పిల్లలు పాల్గొని మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, కేజీబీవీ రెసిడెన్షియల్ స్కూల్ తో కలిపి 46 రకాల స్కూల్లో ఈ కార్యక్రమం ప్రారంభించాలని, ఎన్ జి హెచ్ ఎస్ ప్రోగ్రాం లో ఒక్కొక్క ఎన్జీవో హృదయపూర్వకముగా పనిచేయాలని పేర్కొన్నారు. అన్ని స్కూల్లోనూ, హాస్టల్లోనూ మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. విద్యార్థులు ఒక్కో మొక్కను దత్తత తీసుకుని సంరక్షించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలు, ఖాళీ స్థలాలు, ఆట స్థలాల్లో మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మలాదేవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కె శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ బి. రామనాథం బీసీ వెల్ఫేర్ స్కూల్స్ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# ఫ్రీకాట్ బి మిల్స్ లిమిటెడ్ పరిశ్రమ భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాల

ఏఐటీయుసి డిమాండ్.



**పరిగి, పెన్ సత్తా, జూన్ 02:**పరిగి మండలం కొడిగెనహళ్లి వద్ద ఉన్న ఫ్రీకాక్ బి మిల్స్ లిమిటెడ్ పరిశ్రమ భూములను అమ్మకాన్ని వెంటనే ఆపాలని ఏఐటీయూసీ నాయకులు పరిగి ఎమ్మార్వో కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ 1983 వ సంవత్సరంలో చుట్టుపక్కల ప్రాంత రైతులు అతి తక్కువకు ఫ్రీకాట్ బి మిల్స్ యాజమాన్యానికి పరిశ్రమ పెట్టుకోవడానికి అతి తక్కువ ధరకే భూములు ఇచ్చారని, పరిశ్రమ యాజమాన్యం 2025 మార్చి నెలకి పరిశ్రమ మూసివేసి కార్మికులకు పూర్తి సెటిల్మెంట్ చేశామని చెప్తున్నప్పటికీ ఇంకా 212 మంది కార్మికులకు పూర్తి సెటిల్మెంట్ చేయకపోవడంతో మిల్లుకు సంబంధించిన ఆస్తులు అమ్మడం సరికాదని ఏఐటియుసి నాయకులు తప్పు పట్టారు. ఈ విషయాన్ని ఇప్పటికే గత సంవత్సరం నుండి జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ కర్నూల్ మరియు కమిషనర్ ఆఫ్ లేబర్ విజయవాడ వారికి పలుసార్లు తెలిపారని అయితే కార్మిక శాఖ అధికారులు యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో యాజమాన్యం మరియు కార్మిక శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏఐటియుసి నాయకులు తెలిపారు. పరిగి తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి తాసిల్దారుకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రీకాట్ మిల్ ప్రధాన కార్యదర్శి మారతి రెడ్డి, కోశాధికారి రంగప్ప, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి డి బాబు తాలూకా నాయకులు లింగారెడ్డి చాంద్ బాషా, శ్రీనివాసులు, ప్రసాద్, మండల కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల బంతులతో పర్యావరణాన్ని పరి రక్షించుదాం.







- ★ సామాజిక వనాలు విత్తనాల బంతులతో పెంచుదాం.
- ★ ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి.
- ★ మన చేతుల్లోనే మన వాతావరణం.
- ★ నరసింహమూర్తి, జిల్లా అటవీశాఖ అధికారి.

**చింతపల్లి, పెన్ సత్తా, జూన్ 02:**విత్తనాల బంతులతో పర్యావరణాన్ని పరి రక్షించుదాం అని చింతపల్లి జిల్లా అటవీ శాఖ అధికారి నరసింహ మూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం అటవీ శాఖ కార్యాలయం వద్ద గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం నేతృత్వంలో విత్తనాల బంతులు తయారు చేసిన తర్వాత ఆయన మాట్లాడారు. సామాజిక వనాలు విత్తనాల బంతులతో పెంచుదాం అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి అని కోరారు. మన చేతుల్లోనే మన వాతావరణం ఉంటుంది అని వివరించారు. విత్తనాల బంతులతో పచ్చదనం పెంపొందించుదాం అని. 70 శాతం ఆవు పేడ, 30 శాతం మట్టి, 3 విత్తనాలు వినియోగించి విత్తనాల బంతులు తయారు చేయాలి అని కోరారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం విత్తనాల బంతులు తయారు చేయడం గురించి అవగాహన కల్పించడం జరుగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా బ్రతికె మనం ప్రకృతి వనరులను కాపాడుకోవాలి అని పిలుపునిచ్చారు. వేడెక్కుతున్న శీతోష్ణస్థితిని చల్లపరిచేందుకు ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులతో సామాజిక వనాలు పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారులూ, సెక్షన్ అధికారులు, వన సంరక్షణ సంస్థల ప్రతినిధులు, ఇతర సిబ్బంది పాల్గొని మాట్లాడారు.

# సర్వే నెం.114 ప్రభుత్వ స్థలం ఆక్రమణ.

- ★ జేసీబీలతో ట్రెంచ్ తవ్వించిన తహసీల్దార్.
- ★ పెదముషిడివాడలో అక్రమ కట్టడాలకు చెక్.



**పరవాడ, పెన్ సత్తా, జూన్ 02:** పెదముషిడివాడ రెవెన్యూ సర్వే నెంబర్ 114 లోని ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికాకుండా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. పరవాడ తహసీల్దార్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం జేసీబీ యంత్రాలతో ఆ స్థలం చుట్టూ ట్రెంచ్ తవ్వించారు.

పెదముషిడివాడ గ్రామ పరిధి లోని సర్వే నెం.114 లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని తహసీల్దార్‌కు ఫిర్యాదులు అందాయి. దీని పై స్పందించిన తహసీల్దార్ అరుణ్ కుమార్, ఆర్ఐ, వీఆర్వోలతో కలిసి మంగళవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఆక్రమణలు జరగకుండా ముందస్తు చర్యగా సర్వే నెం.114 ప్రభుత్వ స్థలం హద్దుల్లో జేసీబీల సాయంతో లోతైన ట్రెంచ్ తవ్వించారు. భవిష్యత్తులో ఎవరూ ఆ స్థలంలోకి ప్రవేశించి అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా ఈ చర్య తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ అరుణ్ కుమార్ ఈ సందర్భంగా హెచ్చరించారు. సర్వే నెం.114 పూర్తిగా ప్రభుత్వ భూమి అని, దీని పై ఎవరికీ ఎలాంటి హక్కులు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలాల పరి రక్షణకు ప్రజలు కూడా సహకరించాలని, ఆక్రమణలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ట్రెంచ్ తవ్వకం పనులను సంబంధిత వీఆర్వో, సచివాలయ సిబ్బంది దగ్గరుండి పర్యవేక్షించారు.

# ఆర్ కృష్ణయ్య ని కలిసిన గంగారావు



**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 02:**హైదరాబాద్ లో జరిగిన బిసి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, అనకాపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఎం గంగారావు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ని సోమవారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా కొన్ని సమస్యల పై ఆయనకు వినపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య గంగారావు యొక్క ఫిర్యాదులు, ఆయనలో ఉండే సామాజిక సేవలు గుర్తించి ఉత్తరాంధ్ర బిసి వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా నియమిస్తూ నియామక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. గంగారంకు బిస్ ఉత్తరాంధ్ర బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా నియమితులందుకు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు అందరూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చంద్రబాబు వెన్నుపోటు కు రెండేళ్ళు పోస్టర్ ఆవిష్కరణ





**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 02**: జిల్లా కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ళు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి, పశ్చిమగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్, మాజీ ఉప ముఖ్యమంత్రి, మన్యం ఄ శ్రీకాకుళం జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్, మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్త బూడి ముత్యాల నాయుడు తో కలిసి పాల్గొన్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల నియోజకవర్గం పరిశీలకులు పయిల శ్రీనివాసరావు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో చంద్రబాబు ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఐటీడీఏలో అంగరంగ వైభవంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఐటీడీఏ పిఓ
- గిరిజన సమగ్ర అభివృద్ధికి ఐటీడీఏ కృషి : పిఓ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, జూన్ 02:** సుదీర్ఘ పోరాటాలు, ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణాను 29వ రాష్ట్రంగా సాధించుకొని 12 వసంతాలు పూర్తిచేసుకుని 13వ వసంతంలోకి చేరుకోవడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు.

మంగళవారం ఐటిడిఏ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, అమరవీరుల స్తూపం కు నివాళు లు అర్పించి, తెలంగాణ తల్లి విగ్రహం కు పూజలు జరిపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి, ఐటీడీఏ యూనిట్ అధికారులకు, సిబ్బందికి మరియు జాతీయ పతాక ఆవిష్కరణకు వచ్చిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి మీడియా మిత్రులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ

భద్రాది కొత్తగూడెం జిల్లా ఏజన్సీ ప్రాంతంలోని ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలతో జీవిస్తున్న గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా, వైద్యం ఇంజనీరింగ్, వ్యవసాయం, మౌలిక వసతులు సాగు నీరు, త్రాగు నీరు, స్వయం ఉపాది తదితర రంగాలలో సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసే ప్రక్రియలో నాకు అవకాశం కలిగినందున ఎంతో సంతోషిస్తున్నానని ఆయన తెలుపుతూ, మరి ఒకసారి అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక 13 వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రసంగించే అవకాశం కల్గినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి గన్యా, ఏపీ ఓ పవర్ వేణు, ఏటీడీవో పీసా అధికారి అశోక్, ఏడీఎంహెచ్వో సైదులు, ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఆర్టీవో వెంకట పుల్లయ్య, ఏవో సున్నం రాంబాబు, ఎల్ టి ఆర్ డి టి మణిధర్, ఏసీఎంఓ రమేష్, జి సి డి ఓ అలివేలు మంగ తాయారు, జేడీఎం హరికృష్ణ, సిడిపిఓ రాజకుమారి, మేనేజర్ ఆదినారాయణ మరియు ఐటిడిఏ కార్యాలయం విభాగంలోని అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..



**ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో మంగళవారం ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జూలూరుపాడు మండలానికి చెందిన యెల్లంకి కలావతి (జూలూరుపాడు), కేలోత్ బాలూ (సాయిరాం తండా), బడావత్ లలిత (గుండ్లరేవు), చిమట వెంకట నరసమ్మ (సంబునిగూడెం)లకు మంత్రి మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే 478 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.51.06 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. వ్యవసాయ యాంత్రికరణ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలకు రూ.59.53 లక్షల విలువైన ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వివిధ విద్యాసంస్థల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కళాప్రదర్శనలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రగతి ప్రదర్శన స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతకుముందు జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో తన క్యాంపు కార్యాలయం, ఐడీఓసీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డిఆర్ఓ పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# భద్రాచలం గులాబీమయం.

- వైభవంగా రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు.
- భద్రాచలంలో ఈసారి బిఆర్ఎస్ జెండా రెపరెపలు : రావులపల్లి.
- కెసిఆర్ సారే మళ్ళీ రావాలి : మానే.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, జూన్ 02:** భద్రాచలంలో నేడు తెలంగాణ ఆవిర్భావ వేడుకలు గులాబీ దళం ప్రదర్శించిన భారీ శక్తికి అద్దం పట్టాయి. ఉద్యమ పురిటిగడ్డపై రెపరెపలాడిన గులాబీ జెండా, తెలంగాణ పోరాట పటిమను మరోసారి చాటిచెప్పింది. నిప్పులు చెరిగే నినాదాల తో కార్యకర్తలు హోరెత్తించగా, భద్రాద్రి వీధులన్నీ గులాబీమయంగా మారాయి. రాష్ట్ర సాధనలో బిఆర్ఎస్ చూపిన తెగువను స్మరించుకుంటూ, నాయకులు కార్యకర్తలలో నూతనోత్సాహాన్ని నింపారు. ప్రతి అడుగులోనూ పోరాట వారసత్వాన్ని మోస్తున్న గులాబీ శ్రేణులు, తమ పట్టు ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేశారు.

అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటామని నాయకులు పదునైన శపథం చేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన నిలిచే ఏకైక శక్తి బిఆర్ఎస్ అని ఈ వేడుకలు నిరూపించాయి.

కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే, రాబోయే రాజకీయ పోరాటాలకు ఇక్కడే పునాది పడిందని అర్థమవుతోంది. నేటి ఈ సంబరాలు ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా, బిఆర్ఎస్ సత్తాను చాటిచెప్పాయి. ఉద్యమ కసి.. నాయకత్వం పట్ల నిబద్ధతతో భద్రాచలంలో బిఆర్ఎస్ శ్రేణులు సరికొత్త రికార్డు సృష్టించాయి

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భద్రాచలంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు :**

భద్రాచలం పట్టణంలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద జాతీయ పతాకాన్ని బిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్ ఆవిష్కరించారు. అమరవీరుల స్తూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో... ఉద్యమ నేత, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మానే రామకృష్ణ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ రాష్ట్ర ఆవిర్భావం నెరవేర్చిన కేసీఆర్ ప్రజల హృదయాల్లో చెరగని స్థానం దక్కించుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చుడో, కెసిఆర్ సచ్చుడో అనే రీతిన ఆనాడు ఆయన చేసిన ఉద్యమ తీవ్రతను వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు కొట్లాడిన తీరు గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పటానికి ప్రాణ త్యాగాలు చేసిన అమరుల సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని, బంగారు తెలంగాణ సాధనకు అందరు నడుం బిగించాలని సూచించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను గౌరవించకుండా ఈ రాష్ట్ర ప్రగతిని విస్మరించి, కాంగ్రెస్ నేతల బాగు కోసం పనిచేస్తుందని విమర్శించారు. ఢిల్లీ పెద్దల ప్రసన్నం కోసం, ఇక్కడి సంపద అంతా దోచి రేవంత్ రెడ్డి కట్టల కట్టల రూపాయలు ఢిల్లీకి పంపటమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. మళ్లీ కెసిఆర్ సారే రావాలని, ఆయనతోనే బంగారు తెలంగాణ సాధ్యమని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని... రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జ్ రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ... భద్రాచలంలో ఈసారి గులాబీ జెండా ఎగరటం ఖాయమని ఘంటాపదంగా చెప్పారు. అందుకోసం పార్టీ శ్రేణులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి



పరచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకోసం మరో ఉద్యమం చేయాల్సిందేనని పిలుపునిచ్చారు. ప్రధానంగా యువత బాధ్యత ఎంతో ఉందని తెలియజేశారు. మహిళలు కూడా చేయి చేయి కలిపి రేవంత్ రెడ్డిని గద్దె దింపి సాగనంపే వరకు విశ్రమించవద్దని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు తిప్పన సిద్ధులు, మండల పార్టీ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ఆకోజు సునీల్ కుమార్, కొల్లం జయకు ప్రేమ్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, ఏడవ వార్డు సభ్యులు కావూరు గోపి, గోసుల శ్రీనివాస్, కావూరి సీతా మహాలక్ష్మి, పూజల లక్ష్మి, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి బీరబోయిన వెంకట నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు,

**భారస లో పలువురు చేరిక**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా నియోజకవర్గ పార్టీ ఇంచార్జి రావులపల్లి రాంప్రసాద్ పార్టీ నాయకులు మానే రామకృష్ణ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు బిఆర్ఎస్ లో జాయిన్ అయ్యారు...

ఎండి ముంతాజ్ రఫీ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, గోసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 8 కుటుంబాలు, రేపాక రోహిత్ ఆధ్వర్యంలో పదిమంది యువకులు పార్టీలో చేరారు.. వీరందరికీ రావులపల్లి రాంప్రసాద్ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు

# మానవత్వం చాటుకున్న పోలీస్ శాఖ.

- "బాధితుడి కుటుంబ గాథకి తల్లడిల్లిన అధికారులు."
- "కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాలుడికి రూ. 20 వేల ఆర్థిక సహాయం"
- "ప్రజా సమస్యలను తనదైన శైలిలో పరిష్కరిస్తున్న ప్రజా నేత సయ్యద్ హుస్సేన్."




**వెంకటాపురం మండల పెన్ సత్తా, జూన్ 02:** ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని ముకునూరి పాలెం గ్రామానికి చెందిన పూసూరి జిత్తు అనే బాలుడు గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ స్థానిక పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

బాలుడి పరిస్థితిపై సానుకూలంగా స్పందించిన సి.ఐ. ముత్యం రమేష్, ఎస్.ఐ. కొప్పుల తిరుపతి రావు, మరియు సాయికృష్ణ గార్లు మానవత్వంతో ముందుకు వచ్చారు. బాలుడి కిడ్నీ చికిత్స నిమిత్తం మంగళవారం (ఈరోజు) రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. బాలుడికి మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న బాలుడి పరిస్థితిని గుర్తించి ఆర్థిక సాయం అందించిన పోలీస్ అధికారులకు, చొరవ చూపిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్‌కు బాలుడి కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

# ప్రమాదంలో మరణించిన సింగరేణి ఒప్పంద కార్మికుని కుటుంబానికి 50 లక్షలబీమా.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, జూన్ 02:** మంగళవారం ఎస్టిపిపి లో జరిగిన ఒక కార్యక్రమం లో సింగరేణి ఒప్పంద కార్మికుని కుటుంబానికి 50 లక్షలబీమా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈడి సిహెచ్ చిరంజీవి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఈడి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేయాలి అన్న రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి యాజమాన్యం దేశంలో తొలిసారిగా 1.25 కోట్ల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని సింగరేణి సంస్థలో అమలు చేసింది. 2024లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుల చేతుల మీదుగా ప్రారంభమైన ఈ పథకం ఇప్పుడు దేశవ్యాప్తంగా బీమా రంగంలో ఒక విప్లవాత్మక చర్యగా మారిందన్నారు. బొగ్గు కంపెనీలతో పాటు, ఇతర సంస్థలు కూడా ఈ ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడానికి సింగరేణి సంస్థ స్ఫూర్తిగా నిలిచిందన్నారు. అంతేకాకుండా పొరుగు సేవల సిబ్బందికీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా 40 లక్షల రూపాయల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పిస్తున్నారని తెలిపారు. ఎస్టీపీపీలో ఒప్పంద కార్మికుడిగా(డ్రైవర్ గా) పనిచేసే కంబాల రాజేష్ గత నవంబర్ లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతడు మరణించడానికి ఒక నెల ముందే పంజాబ్ నేషనల్ బ్యాంక్ లో బ్యాంక్ ఖాతా తెరిచాడు. ఆ మరుసటి నెలలోనే రోడ్డు ప్రమాదంతో మృతి చెందగా.. ఆయన జీతం 25 వేలు ఉండటంతో బ్యాంక్ వారు రూ.50 లక్షల ప్రమాద బీమాను చెల్లించడం జరిగింది. దీంతో ఏడేళ్ల లోపు వయస్సున్న ఇద్దరు పిల్లలు, వారి జీవిత భాగస్వామి కి కొంత ఆసరాగా మారింది. ఇన్సురెన్స్ కంపని మరియు బ్యాంకు వారు సంయుక్తంగా సమగ్ర విచారణ జరిపి వారికీ చెందాల్సిన రూ.50 లక్షల ప్రమాద బీమా చెక్కు ను ఈ రోజు వారి కుటుంబం తరుపున డ్రైవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కు అందించడం జరిగిందనీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిఎం(పిసిఎస్, ఓ అండ్) మదన్మోహన్ , ఏజీఎం (పిసిఎస్ ) సూర్య నారాయణ రాజుగారు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎజీఎం ఖాలిద్ ఇస్మాయిల్ షేక్, ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ సత్యనారాయణ, సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి పంతుల, డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ అమరేశ్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ చేగుంట ఉన్నత పాఠశాల విద్యార్థులను సన్మానించిన, మెదక్ ఇంచార్జ్ మంత్రి వివేక్,

**విద్యార్థులు భారత సంస్కృతిని మరవద్దు,**

**చేగుంట పెన్ సత్తా, జూన్ 02:** : రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం నాడు మెదక్ కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి ప్రతిభను కనబరిచిన పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దివ్య, భాను శ్రీ,అంకిత లను మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గనుల, కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమ సింగ్, అడిషనల్ కలెక్టర్ నగేష్, ఏ ఎం ఓ సుదర్శనమూర్తి, డీఎస్ఓ రాజిరెడ్డి, చల్లా లక్ష్మణ్, రేఖ తదితరులు పాల్గొన్నారు. చేగుంట ఎంఈఓ నీరజ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించడం జరిగింది.



## ఎమ్మార్వో, ఎంపీడీవో, కార్యాలయలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం: జెండా ఆవిష్కరించిన

- తహసిల్దార్ బాలలక్ష్మి
- ఎంపీడీవో చెన్నారెడ్డి




**చేగుంట పెన్ సత్తా, జూన్ 02::**తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా, చేగుంట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం నాడు తహసిల్దార్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేగుంట తహసిల్దార్ బాలలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అధికారులందరూ జెండా వందనం సమర్పించి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల పునాదులపై సిద్ధించిన స్వరాష్ట్రంలో ప్రజలందరికీ సేవ చేయడం గర్వకారణంగా ఉందన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మండల ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత బలోపేతం పారదర్శకంగా, వేగవంతంగా అందిస్తానని ఆమె స్పష్టం చేశారు.

?ఈ వేడుకల్లో చేగుంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) చిన్నారెడ్డి, మండల విద్యాధికారి (ఎంఈఓ) నీరజలతో పాటు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ సంబరాలు జరిగాయి,

## పొద్దుటూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.



**చింతకాని పెన్ సత్తా, జూన్ 02: ప్రతినిధి.**తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరు గ్రామపంచాయతీ కార్యాలయం మరియు
గ్రామ రైతువేదికలో జాతీయ జెండాను
ఆవిష్కరణ చేసిన.ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య
ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీమతి రజియా ~జుూ తాహియా గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య ప్రొద్దుటూరు గ్రామ ఉప సర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి వార్డ్ నెంబర్లు ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## మండల వ్యాప్తంగా ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు




**చింతకాని పెన్ సత్తా, జూన్ 02: ప్రతినిధి.** మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిషరించారు.అమరుల త్యాగాలను స్మరిస్తూ జై తెలంగాణ అంటూ నినదించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణను దేశంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టాలని నిధులు,నీళ్ళు నియామకాలు కోసం జరిగిన పోరాటం ఉద్యమాన్ని గుర్తుచేసుకుని అమరుల త్యాగాలు ఆశయాల సాధనకు కృషి చెయ్యాలని పలువురు అభిప్రాయ వ్యక్తంచేశారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు**

తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్ కార్యాలయ సిబ్బంది, చింతకాని పోలీస్ స్టేషన్లో ఎస్.ఐ వీరేందర్ తన సిబ్బందితో కలసి వేడుకల్లో పాల్గొన్నారు,మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అల్తాఫ్, సూపర్వైజర్ కృష్ణారావు,నాగులవంచ గ్రామపంచాయతీ సర్పంచ్
నారగాని రాంబాయి,నేరడ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దుసరి నేతాజీ, పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వత్సవాయి పద్మ, తిమ్మినేనిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొమ్ము ప్రభు,పంచాయతీ కార్యదర్శి శశికళ,గ్రామ పెద్దలు షేక్ మదార్, ఆళ్ళ శ్రీనివాస్ రావు,బద్రి కాశి ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ సందర్భంగా ఉత్తమ అధికారులకు ప్రత్యేక గుర్తింపు.

- "ఉత్తమ ఉద్యోగిగా కీర్తి సాధించిన ఎస్.కె ఫరీద్."
- "ఎన్.పి.డి.సి.ఎల్. కార్పొరేట్ సంస్థలో ఫరీద్ కు ఉత్తమ ఉద్యోగిగా గౌరవనీయ సి.ఎం.డి చేతుల మీదుగా గౌరవ ప్రధానం"
- "రాత్రి పగలు అనే తేడా లేకుండా, చేసిన కృషికి ప్రతిఫలం అంటూ మండలంలో ప్రజలు ప్రశంసించారు."




**వెంకటాపురం మండల పెన్ సత్తా, జూన్ 02:**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (ఎన్.పి.డి.సి.ఎల్.) కార్పొరేట్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో భాగంగా, సంస్థ ఉద్యోగి ఫరీద్‌కు గౌరవనీయ సి.ఎం.డి చేతుల మీదుగా 'ఉత్తమ అధికారిగా పట్టా ప్రదానం చేయడం జరిగింది. సంస్థలో ఆయన చేసిన విశేష కృషి, అంకితభావానికి గాను ఈ అవార్డు దక్కింది.
ఈ సందర్భంగా సి.ఎం.డి ఉన్నత అధికారి మాట్లాడుతూ, ఫరీద్ లాంటి అంకితభావం గల ఉద్యోగులే సంస్థకు గర్వకారణమని కొనియాడారు. ఆయన కృషి సంస్థ ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల ఫరీద్ హర్షం వ్యక్తం చేశారు. మరియు అనునిత్యం మరింత ఉత్సాహంతో పనిచేస్తానని తెలిపారు. ఈ విజయం సహోద్యోగులందరికీ స్ఫూర్తినిస్తుందని, ఇలాంటి మరిన్ని విజయాలు ఫరీద్ అందుకోవాలని సంస్థ తరపున అభినందనలు తెలియజేస్తున్నాముతెలిపారు.

## అమరవీరుల త్యాగాలే, తెలంగాణ రాష్ట్ర, అవతరణ దినోత్సవం,

**చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేం వెంగళ్ రావు**

**చేగుంట పెన్ సత్తా, జూన్ 02:** :అమరవీరుల, త్యాగాలే, తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి పునాధులని చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేం వెంగళ రావు అన్నారు. తెలంగాణా అవతరణ దినోత్సవ సందర్భంగా మంగళవారం మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో చైర్మన్ తాడేం వెంగళ్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటితో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయ్యాయని, 2014 జూన్ 2న తెలంగాణ భారతదేశపు 29వ రాష్ట్రంగా అవతరించిందని, ఎన్నో త్యాగాలు, ఉద్యమాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగా ఏర్పడిన ఈ రాష్ట్రం,నేడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, భాష, కళలను ప్రపంచానికి చాటిచెప్పే రాష్ట్రంగా ఎదుగుతోందని, వ్యవసాయం, విద్య, పరిశ్రమలు, ఐటీ, మౌలిక వసతుల రంగాల్లో మరింత పురోగతి సాధిస్తుందని అన్నారు.



ఈ సందర్భంగా తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చేగుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్, స్టాలిన్ నర్సింలు, అన్నం ఆంజనేయులు, కాషాబోయిన శ్రీనివాస్, బల్ రెడ్డి, పక్కిర్ నాయక్, మొహమ్మద్ రఫీ, కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## ఈవో కార్యాలయాల టెండర్లలో రాజకీయ జోక్యం.!

- "పథకం కేంద్రానిదే" సమస్య రాష్ట్రంలో.."
- "జిల్లాకే పరిమితమైన జిల్లా ఉన్నతాధికారి."
- "మండలాల్లో టెండర్ల పట్టికను గాలికొదిలేసిన సంబంధిత శాఖ.!"
- "జి.పి ప్రజా ప్రతినిధులు హోదాను మరిచి, పార్టీ అడుగుజాడల్లో చేసే పయనం సరికాదు."
- "ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ అభివృద్ధి పనులలో కట్టడాలపై అవగాహన లేని కాంట్రాక్టర్ల చొరవ అరికట్టాలి.!"
- "నాణ్యత లోపిస్తే" ప్రాణనష్టమే జిల్లా ఉన్నత అధికారి దృష్టి సారించాలని డిమాండ్."
- "పూర్వ అనుభవంతో పనిలేదు పార్టీ నేత అయితే చాలు టెండర్ మీకే.?"




**"ములుగు జిల్లా పెన్ సత్తా, జూన్ 02:**ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ప్రభుత్వం నూతనంగా నిర్మించ తలపెట్టిన ఈవో కార్యాలయాల నిర్మాణ టెండర్ల వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది...కనీసం నిర్మాణ రంగంపై ఎలాంటి అవగాహన, పూర్వ అనుభవం లేని వ్యక్తుల చేతుల్లోకి ఈ టెండర్లు వెళ్తుండడంపై స్థానికంగా పలు అనుమానాలు, విమర్శలు వ్యక్తమవుతున్నాయి... సివిల్ పనుల అనుభవంతో పనిలేకుండా కేవలం 'పార్టీ మనిషి' అయితే చాలు అన్నట్లుగా టెండర్లను కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేయడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది...

**తెరవెనుక మండల వాటాలు -- రాత్రి వేళల్లో రహస్య భేటీలు:**

మండల పరిధిలోని పంచాయతీ శాఖలలో కొందరు ప్రజాప్రతినిధులు ప్రైవేట్ వ్యక్తులను ప్రోత్సహిస్తూ, వారి చొరవతోనే పనులను నడిపిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి... పార్టీ అండ చూసుకుని మండల స్థాయిలో టెండర్ల వాటాల కోసం కొందరు నేతలు తెరవెనుక చదరంగం ఆడిస్తున్నారు... ఈ క్రమంలోనే కాంట్రాక్టర్లతో మండల స్థాయి అధికారులు రాత్రి వేళల్లో రహస్యంగా భేటీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.. ఈ రాత్రి వేళల 'స్నేహం' మరియు లాలూచీ కారణంగానే, ఉదయం పూట అధికారులు నిర్మాణ సైట్ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని, పర్యవేక్షణను పూర్తిగా గాలికొదిలేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు...
పార్టీ పేరుతో ఆర్థికంగా లబ్ధి పొందే నాయకులు అత్యాశకు పాల్పడే ప్రయత్నం చేస్తున్నందునే పార్టీ పరువు బజారున పడుతుందని సీనియర్ నాయకులు ఆరోపిస్తున్నారు..నాణ్యత లోపిస్తే ప్రాణాలకే ముప్పు:
సొంత పార్టీకి చెందిన కొందరు స్థానిక నాయకులు చేస్తున్న ఇలాంటి బహిరంగ అవినీతి అక్రమాలు, టెండర్ల దందాలు చివరకు సదరు అధికార పార్టీ పరువును బట్టబయలు చేస్తున్నాయి. ప్రజాధనంతో నిర్మించే ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణను కొందరు అధికారులు తమ స్వార్థ ప్రయోజనాలు, స్నేహాల కోసం తాకట్టు పెట్టడంపై ప్రజలు మండిపడుతున్నారు...అవగాహన లేని కాంట్రాక్టర్ల వల్ల భవన నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే, భవిష్యత్తులో అవి కూలిపోయి పెద్ద ఎత్తున ప్రాణనష్టానికి దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు...

**జిల్లా ఉన్నతాధికారుల జోక్యం అత్యవసరం**

కింది స్థాయి యంత్రాంగం పూర్తిగా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి, లాలూచీ పడినందున.. ఈవో కార్యాలయ నిర్మాణ పనులపై జిల్లా ఉన్నతాధికారులు (కలెక్టర్/సంబంధిత శాఖాధిపతులు) తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. టెండర్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, అర్హులైన వారికే పనులు అప్పగించేలా చూడాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు...

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, జూన్ 02:**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా భద్రాచలం డివిజనల్ కరెంట్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించి రక్తదాతలను అభినందించారు. రక్తదానం ప్రాణాలను కాపాడే గొప్ప సేవ అని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పీఆర్ఓ ఇర్ప రాజు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. సర్పంచ్ పూనెం కృష్ణ, పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గో టు విలేజ్ మందకృష్ణ మాదిగఆదేశానుసారం



**చింతకాని పెన్ సత్తా, జూన్ 02:ప్రతినిధి.**ఖమ్మం జిల్లా, చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో...
గో టు విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగ మాట్లాడుతూ..
జాతి బిడ్డలంతా భవిష్యత్తులో గొప్ప చదువులు చదువుకొని జాతిని ముందుకు నడిపించాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని, జాతిని సంఘటితం చేయడానికి మీరు ముందుకు రావాలని, రిజర్వేషన్లను మంచిగా ఉపయోగించుకోవాలని, రాజకీయ చైతన్యం పెంపొందించుకోవాలని, తల్లిదండ్రుల కష్టాలను గమనించి మంచి నడవడికతో నడుచుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ మాదిగ, ఎమ్మెస్ పి మండల ఉపాధ్యక్షుడు కొమ్ము జాన్ రాజ్, గ్రామ అధ్యక్షుడు బచ్చలపుడి ఉపేందర్ మరియు
పెద్దలు, విద్యార్థులు తుంగ రాంబాబు, మురళీకృష్ణ, ఏసోబు, కొమ్ము పవన్, త్రివేంధర్, తుంగ అభిషేక్, కొమ్ము శ్రీరామ్, బచ్చలకూరి ప్రవీణ్, తుంగ సన్ని, బచ్చలకూర సాత్విక్, బచ్చల కూర రిత్విక్, తుంగ సుచేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లెవాడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ.

పదవి విరమణ అంగడీ కృష్ణను సన్మానించిన గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు



**చింతకాని పెన్ సత్తా, జూన్ 02: ప్రతినిధి.**తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా జరుపుకున్న రేపల్లెవాడ గ్రామ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ మడిపల్లి అంబికా రాంప్రసాద్, భారత సైన్యంలో పనిచేసే పదవి విరమణ పొందిన అంగడి కృష్ణ ని ఘనంగా సన్మానించిన రేపల్లెవాడ గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బంధం చిన్నకృష్ణ,గ్రామ సెక్రటరీ రామారావు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## బస్వాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవం

- పంచాయతీ కార్మికులకు డ్రెస్ కోటు అందజేసిన గ్రామ సర్పంచ్ ఆవుల నరసింహారావు.



**చింతకాని పెన్ సత్తా, జూన్ 02: ప్రతినిధి.**ఈ సందర్భంగా బొప్పారం గ్రామ పంచాయతీ కార్మికులకు డ్రెస్ కోటు అందజేసిన బస్వాపురం సర్పంచ్ ఆవుల నరసింహారావు ఉపసర్పంచ్ చంద్రకాని నరసింహారావు , గ్రామ సెక్రెటరీ రామకృష్ణ . ఈకార్యక్రంలో గ్రామ పెద్దలు రసాల మోహనరావు మార్గశీ శ్రీను దొంతకాని తిరుమలి సోమసత్యనారాయణ వార్డ్ మెంబెర్స్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదు



ఆంధ్రలో తనను తిరగనివ్వం అంటే వారాహికి అనుమతి ఇచ్చింది తెలంగాణ ప్రజలేనని జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తనకు ఎన్నోసార్లు తెలంగాణ ప్రజలు అండగా నిలిచారని కొనియాడారు. తెలంగాణలో పార్టీ బలోపేతం చేయాలని తమ నాయకులు చాలాసార్లు అడిగారని గుర్తు చేశారు. ఆంధ్రలోనే అధికారం కోరుకోని వాడిని, తెలంగాణలో అధికారం ఎందుకు కోరుతానని ప్రశ్నించారు. తనకు అధికారంపై ప్రేమ కాదని, మార్పుపై ప్రేమ అని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**బెదిరింపులకు లొంగిపోయేవాడిని కాదు**

తెలంగాణ ప్రజలకు ఆంధ్రపై విద్వేషం లేదని పవన్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు ద్వేషం పెంచుకుంటే ఒక్క ఏపీ వ్యక్తి కూడా ఇక్కడ ఉండేవారు కాదని, హైదరాబాద్‌లో ఎలా అడుగుపెడతావని, ఇక్కడ మీకేం పని అని అడుగుతున్నారని తెలిపారు. తనను అడిగేందుకు మీరు ఎవరు? ప్రశ్నించారు. బెదిరించే వాళ్ల అయ్య జాగీరా తెలంగాణ అని నిలదీశారు. బెదిరింపులకు లొంగిపోయేవాడిని కాదని పేర్కొన్నారు. తనకు తెలంగాణలో కంటే ఆంధ్రలోనే బెదిరింపులు ఎక్కువని గుర్తు చేశారు. తెలంగాణ అద్భుతంగా ఉండాలని కోరుకునే వాడినని, తన ఇంటి అడ్రస్ అందరికీ తెలియాలనే ప్రెస్‌మీట్ ఇక్కడ పెట్టానని పేర్కొన్నారు. మీ ఇష్టానికి మాట్లాడితే తాను భయపడాలా అని నిలదీశారు.

**ప్రతి సమస్యకు ఆంధ్రవారే కారణమా?**

తాను ఇప్పటివరకు ఒక్క తెలంగాణ నాయకుడిని కూడా ఒక్క మాట అనలేదని, తనకు రెచ్చగొట్టడం ఇష్టం లేదని, ఎన్నోసార్లు తగ్గి ఉన్నానని గుర్తు చేశారు. ఒక విశ్లేషకుడి వ్యాఖ్యల వల్ల గొడవ మొదలైందని అన్నారు. ఆ విశ్లేషకుడిపై కేసులు పెట్టిన విషయం మొదట్లో తనకు తెలియదని గుర్తు చేశారు. తనకు తెలిశాక కేసులు వద్దు వదిలేయమని చెప్పానని, ఆ తర్వాత ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టి తనని తిట్టారని తెలిపారు. తెలంగాణలో ప్రతి సమస్యకు ఆంధ్రవారే కారణమా అని నిలదీశారు.

**ఉరితీసినా తప్పులేదు**

ప్రత్యేక తెలంగాణ కోరుకున్న మర్రి చెన్నారెడ్డి వల్లే సినీ ఇండస్ట్రీ చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చిందని , తెలుగు ప్రజలు 50 ఏళ్లు కలిసి ఉన్న రాజధాని హైదరాబాద్ అని పవన్ గుర్తు చేశారు. తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదని అన్నారు. పాలకులు వేరు, ప్రజలు వేరు, పాలకులను తిట్టండి.. ప్రజలను కాదని అన్నారు.

**ఆ భూమి మీరే తీసుకోండి**

దేశంలో ఎన్నో ప్రాంతాల్లో తెలుగు వారు ఉన్నారని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. అక్కడి ప్రజలు మన తెలుగు ప్రజలను పంపిస్తే మన పరిస్థితి ఏంటి? ప్రశ్నించారు. తాను చెరువును ఆక్రమించుకున్నాననే ఆరోపణలు వస్తున్నాయని, సీఎంకు చెబుతున్నా తాను కబ్జా చేసినట్లు తేలితే మీరే తీసుకోండని సూచించారు. ఇలాంటి విశ్లేషకుల వల్లే కమ్యూనిజం చచ్చిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గద్దర్ బతికున్న రోజుల్లో మీరంతా ఎక్కడ ఉన్నారని నిలదీశారు. గద్దర్ వచ్చి తనకు బండి కొనివ్వాలంటే 2 రోజుల్లో కొనిచ్చానని అన్నారు. గద్దర్ బతికి ఉన్న రోజుల్లో ఆయనకు మీరు ఏం చేశారు? ప్రశ్నించారు. తనకు ఎంత నిబద్ధత లేకపోతే కొండగట్టుకు రూ.30 కోట్లు ఇప్పిస్తా, తనకు ఎంత నిబద్ధత లేకపోతే వరదల సమయంలో రూ.కోటి విరాళం ఇస్తానని పేర్కొన్నారు.

మొదటి కేసు తెలంగాణలోనే నమోదైంది : వైఎస్ఆర్ బతికి ఉన్నప్పుడు మీ గొంతులంతా ఏమయ్యాయని పవన్ నిలదీశారు. తనపై మొదటి కేసు తెలంగాణలోనే నమోదైందని గుర్తు చేశారు. మీరు మమ్మల్ని భయపెట్టాలని చూస్తే భయపడే వాళ్లం కాదని స్పష్టం చేశారు. నువ్వు తెలంగాణలో ఎలా తిరుగుతావని కొందరు కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని, వైఎస్ బతికి ఉన్నప్పుడు ఇదే కాంగ్రెస్ నేతలు ఊడిగం చేశారని, తెలంగాణకు వ్యతిరేకమని వైఎస్ బహిరంగంగా చెప్పినా ఆయనకే ఊడిగం చేశారని అన్నారు.

కాంట్రాక్టర్లు రెండు ప్రాంతాల్లో బాగానే ఉన్నారు : కేసీఆర్ ఏపీలో బీఆర్ఎస్ శాఖ పెట్టినప్పుడు స్వాగతించామని, జనసేన మాజీ నాయకులను బీఆర్ఎస్‌లోకి తీసుకున్నా స్వాగతించానని గుర్తు చేశారు. కేవలం 2 వేల మందితో సభ పెట్టుకుంటామంటే అనుమతి ఇవ్వరా?, విశ్లేషకులు ఇష్టానుసారం మాట్లాడినా తమ అభిప్రాయం చెప్పకూడదా? అని ప్రశ్నించారు. ఆంధ్రలో తెలంగాణ కాంట్రాక్టర్లు బాగానే ఉన్నారని, తెలంగాణలో ఆంధ్ర కాంట్రాక్టర్లు కూడా బాగానే ఉన్నారని పేర్కొన్నారు.

"వైఎస్ఆర్ బతికి ఉన్నప్పుడు మీ గొంతులంతా ఏమయ్యాయి. నాపై మొదటి కేసు తెలంగాణలోనే నమోదైంది. మీరు మమ్మల్ని భయపెట్టాలని చూస్తే భయపడే వాళ్లం కాదు. నువ్వు తెలంగాణలో ఎలా తిరుగుతావని కొందరు కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారు. వైఎస్ బతికి ఉన్నప్పుడు ఇదే కాంగ్రెస్ నేతలు ఊడిగం చేశారు. తెలంగాణకు వ్యతిరేకమని వైఎస్ బహిరంగంగా చెప్పినా ఆయనకే ఊడిగం చేశారు"

తెలంగాణలో జనసేన ఉంటుంది - మేం పోటీచేసి తీరుతాం తెలంగాణలో జనసేన ఉంటుందని, తాము పోటీచేసి తీరుతామని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రకటించారు. 2029 ఎన్నికల్లో జనసేన తప్పకుండా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో బీజేపీ తనతో కలిసి వస్తుందో లేదో తెలియదని తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో జనసేన తప్పకుండా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. పునర్నిర్మాణ సభ పేరు మా నేతలు పెట్టారని, తాను పెట్టలేదని తెలిపారు. హైదరాబాద్?లోని ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**విభజించిన తీరు తప్పని చెప్పా**

తాను తెలంగాణకు వ్యతిరేకిని కాదని విభజించిన తీరుకు మాత్రమే వ్యతిరేకమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేనను తెలంగాణ నడిబొడ్డున ఏర్పాటు చేశామని గుర్తు చేసుకున్నారు. తెలంగాణపై తమది కొత్తగా వచ్చిన ప్రేమ కాదని, ప్రత్యేక రాష్ట్రం కావాలన్న వాదన కంటే ముందే తాము తెలంగాణ గురించి మాట్లాడామని పేర్కొన్నారు. తెలంగాణ నలుమూలలా తిరిగిన వ్యక్తిని అని పవన్‌కల్యాణ్ తెలిపారు. ఇప్పుడు తనను విమర్శించే వాళ్లు ఆదిలాబాద్ అడవుల్లో ఎప్పుడూ తిరగలేదని, తాను తిరిగానని అన్నారు. సామాజిక తెలంగాణ రావాలని చెప్పి మరీ వచ్చానని, పార్లమెంటు తలుపులు మూసి విభజించిన తీరు తప్పని చెప్పానని పేర్కొన్నారు. "ఇప్పటి వరకు నిర్ణయించుకోలేదు. మీరు అంటున్నారు గనక చెబుతున్నా. తెలంగాణలో జనసేన ఉంటుంది. మేం ఇక్కడ పోటీ చేస్తాం. అవసరమైతే తెలంగాణలో నేనే తిరుగుతాను. మేమే తిరుగుతాం. ప్రతి సమస్య మీద మాట్లాడతాం. ప్రతి అన్యాయాన్ని ఎదుర్కొంటాం. నా తెలంగాణ భారతదేశంలో అంతర్భాగం. మీరు బెదిరిస్తే భయపడం. తెలంగాణను వ్యతిరేకించిన వారే పదవుల్లో కూర్చొన్నారు. వ్యతిరేకించినవారే ఎమ్మెల్యేలు అయ్యారు"

**ఉగ్రవాదం కంటే ప్రాంతీయవాదం హానికరం**

రాహుల్, ప్రియాంక దక్షిణాదిలో ఎక్కడైనా పోటీ చేయవచ్చా? పవన్ ప్రశ్నించారు. ఇందిరాగాంధీ మెదక్‌లో పోటీ చేశారని గుర్తు చేశారు. ప్రాంతీయ వాదమే, కాంగ్రెస్ వాదమా?, కాంగ్రెస్ పార్టీకి ఒక పద్ధతి అంటూ ఉందా?, జాతీయ పార్టీ ప్రాంతీయ వాదం మాట్లాడవచ్చా?, ఇతర రాష్ట్రాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు తీసుకుని వెళ్లాలా? అంటూ పలు ప్రశ్నలు సంధించారు. పాశం యాదగిరి వంటి వారు కూడా తనను తిడితే బాధేసిందని అవేదన వ్యక్తం చేశారు. ఇదే ఇంట్లో పాశం యాదగిరితో గతంలో చాలాసార్లు చర్చించానని గుర్తు చేశారు. మీరు భయపెట్టే కొద్దీ మా గుండె మరింత గట్టిపడుతుందని అన్నారు. తెలంగాణ నేల నేర్పించిన విలువలనే పార్టీ సిద్ధాంతాలుగా పెట్టుకున్నానని తెలిపారు. ప్రాంతీయత పేరుతో జాతీయవాదాన్ని బలహీనపరిస్తే జనసేన అంగీకరించదని స్పష్టం చేశారు. ప్రాంతీయవాదం తీసుకువస్తే దేశ సుస్థిరత దెబ్బతింటుందని అన్నారు. ఉగ్రవాదం కంటే ప్రాంతీయవాదం హానికరమని వెల్లడించారు. ఇది భారతదేశం అనుకున్నారా? పాకిస్థాన్, పాలస్తీనా అనుకున్నారా? అని ప్రశ్నించారు.

**మళ్లీ గడీల పాలన తీసుకువస్తారా?**

సీపీఎం, ఎంఐఎం తెలంగాణను వ్యతిరేకించాయని, తెలంగాణ ఏర్పాటును సీపీఎం, ఎంఐఎం వ్యతిరేకించాయని పవన్ తెలిపారు. సీపీఎం, ఎంఐఎంను మీరెందుకు ప్రశ్నించరని, జనసేనను మాత్రం ఎందుకు ప్రశ్నిస్తున్నారని నిలదీశారు. తాను ప్రెస్‌మీట్ పెడితే శాంతిభద్రతల సమస్య అవుతుందా?, మళ్లీ గడీల పాలన తీసుకువస్తారా? అంటూ పవన్ ప్రశ్నించారు. చనిపోయేందుకు సిద్ధపడే పార్టీ పెట్టానని, వైఎస్ బతికి ఉన్నప్పుడు లేవని గొంతులు ఇప్పుడు లేస్తున్నాయని వెల్లడించారు.

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

-మొదటిపేజీ తరువాయి

చేసుకోవచ్చని తెలిపింది. ఈ 222 మల్టీ జోన్ పోస్టులకు అక్టోబరులో పరీక్ష ఉండే అవకాశం ఉందని వివరించింది.

రోడ్లు భవనాల శాఖలోనే ఎలక్ట్రికల్ విభాగంలో 49 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టులకు రెండో నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్రస్థాయి కేడర్‌లోని ఈ 49 పోస్టులకు ఈనెల 8 నుంచి వచ్చే నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది.


**అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులు**

కాలుష్య నియంత్రణ మండలిలో 19 అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులకు మూడో నోటిఫికేషన్ వెలువడింది. రాష్ట్రస్థాయి కేడర్‌కు చెందిన ఈ 19 పోస్టులకు ఈనెల 10వ తేదీ నుంచి వచ్చేనెల 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించింది. వీటి పరీక్షలు అక్టోబరులో జరిగే అవకాశముందని తెలిపింది. 2026 జులై 1 నాటికి 18 నుంచి 44 ఏళ్ల వయసువారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని టీజీపీఎస్సీ నోటిఫికేషన్లలో పేర్కొంది.

**ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు**

ఇప్పటికే వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు 3800 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని సోమవారం టీజీపీఎస్సీ ఛైర్మన్? బుర్రా వెంకటేశం తెలిపారు. టీజీపీఎస్సీలో ప్రస్తుతం 28 రకాల పోస్టులకు ఒక్కో ఖాళీ ఉందని అన్నారు. ఇంకో 25 రకాల పోస్టుల్లో 5 కంటే తక్కువ ఖాళీలున్నాయని వివరించారు. ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు విడుదలచేసే యోచనలో ఉన్నట్లు బుర్రా వెంకటేశం వెల్లడించారు.

**పరీక్ష ముగిసిన వెంటనే మార్కులు తెలిసేలా**






పరీక్షల నిర్వహణలో లీకేజీలకు తావులేకుండా చూస్తామని టీజీపీఎస్సీ ఛైర్మన్ పేర్కొన్నారు. పరీక్షను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.? భవిష్యత్?లో పరీక్షలను ఓఎంఆర్? విధానంలో కాకుండా, కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఆ విధానంలో పరీక్షలు నిర్వహిస్తే ముగిసిన వెంటనే అభ్యర్థులకి మార్కులు తెలిసే అవకాశం ఉంటుందని వివరించారు.

**సింగిల్ ఫేజ్ పరీక్షలు నిర్వహించేలా కార్యాచరణ**

గతంలో పీఎస్సీ పరీక్ష రాస్తే 1 నుంచి 3 సంవత్సరాల సమయం పట్టిన సందర్భాలూ ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ సమస్యలను విశ్లేషించి సింగిల్? ఫేజ్? పరీక్షలు నిర్వహించేలా ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల పరీక్ష ప్రక్రియ పూర్తయ్యే సరికి 3 నుంచి 6 నెలల సమయం మాత్రమే అవుతుందన్నారు. దీనిని మెరుగ్గా అమలు పరిచేందుకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ( సీబీటీ ) ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు.

**ప్రతిభా భారతి కార్యక్రమం**

యూపీఎస్సీకి అభ్యర్థులకు చెందిన ప్రతిభాసేతు తరహాలో రాష్ట్రంలో ప్రతిభా భారతి కార్యక్రమం నిర్వహించాలని భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. టీజీపీఎస్సీపై అసత్యాలు ప్రచారం చేస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొలువుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ ఉద్యోగాలు ఇవ్వడం వీలుకాదని బుర్రా వెంకటేశం తెలిపారు. తమది చాలా క్లిష్టమైన ఉద్యోగమని, అందరినీ మెప్పించడం సాధ్యం కాదన్నారు.

## సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం



-మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

**రైతులను రుణవిముక్తి చేశాం**

ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు.

**తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి**

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

**సున్నా వడ్డీ రుణాలు**

మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్? రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు.

**ఉద్యోగాల నోటిఫికేషన్లు**

న్యాయపరమైన సమస్యలు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేశామని సీఎం రేవంత్ ?రెడ్డి తెలిపారు. అత్యంత పారదర్శకంగా 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లు వస్తాయన్నారు. ఇందులో ఇంజినీరింగ్, పీసీబీ, అటవీ శాఖ, టౌన్ ప్లానింగ్, విద్యాశాఖలో ఉద్యోగాల నోటిఫికేషన్లు రానున్నట్లు వివరించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. పేదలకు సొంతిళ్లు సాకారం అనేది మాటల్లో చెప్పలేనిదని సీఎం అన్నారు. అద్దె ఇళ్ల బాధల నుంచి పేదలను విముక్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించామని వివరించారు. పేదల ఇళ్ల కోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనూ 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. ఈసారి క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. పేదలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్‌కార్డులను ఇచ్చామని వెల్లడించారు. "రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలని నిర్ణయం తీసుకున్నాం" - రేవంత్?రెడ్డి, ముఖ్యమంత్రి

## మహిళా శక్తి సూపర్ బజార్లు

-మొదటిపేజీ తరువాయి

డీమార్ట్ తరహాలోనే రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సూపర్ బజార్లను ఏర్పాటు చేయనుంది. అలాగే లాజిస్టిక్స్ హాబ్, ఆధునిక రైస్ మిల్లలను ఏర్పాటు చేయించేందుకు సిద్ధమవుతోంది. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.

మహిళా శక్తి సూపర్ బజార్ల పేరుతో సూపర్ మార్కెట్లను ఏర్పాటు చేయించనున్నారు. అన్ని జిల్లాల్లో ఒకేసారి కాకుండా విడతల వారీగా వీటిని ఏర్పాటు చేయనున్నారని తెలుస్తోంది. తొలి విడతలో ఉమ్మడి జిల్లా కేంద్రాలైన హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, సంగారెడ్డిలలో ఒక్కొక్కటి చొప్పున నెలకొల్పనున్నారు. డీమార్ట్ తరహాలోనే ఈ సూపర్ బజార్లలో అన్నీ నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయి. అలాగే ఇంట్లోకి అవసరమయ్యే పరికరాలు, వివిధ వస్తువులను తక్కువ ధరకే అందుబాటులో ఉంచనున్నారు. ఖమ్మం జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేయనున్నారు. ఆ తర్వాత మిగతా జిల్లాల్లో ఏర్పాటు చేయనున్నారు. సమర్థవంతంగా పనిచేస్తున్న మహిళా సంఘాలను ఈ ప్రాజెక్టు కోసం ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయి అధికారులకు సెర్ప్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. వీటి ఏర్పాటు కోసం ప్రభుత్వం స్థలాలు కేటాయించనుంది. జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వీటిని నెలకొల్పనున్నారు. మహిళల కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక కొత్త కార్యక్రమాలు చేపడుతోంది. వ్యాపారం మొదలుపెట్టాలనుకునే మహిళలకు వడ్డీ లేని రుణాలు కూడా అందిస్తోంది.

## ఏఐతో నటి పరువు తీసే యత్నం..

**29 సోషల్ మీడియా ఖాతాలపై ఎఫ్ఐఆర్ నమోదు**

హైదరాబాద్ : 'కాంతార చాప్టర్-2' చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నటి రుక్మిణి వసంత్ నకిలీ వీడియోల వ్యవహారంలో బెంగళూరు సైబర్ క్రైమ్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఆమె ఫేక్ బికినీ వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్న 29 ఖాతాలపై నేడు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు నటి రుక్మిణి వసంత్ ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డీప్‌ఫేక్ టెక్నాలజీని ఉపయోగించి వేరొకరి శరీరానికి తన ముఖాన్ని అతికించి, ఫేక్ విజువల్స్ సృష్టించారని రుక్మిణి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ చర్య తనను తీవ్ర ఇబ్బందికి గురిచేసిందని, ఉద్దేశపూర్వకంగా తన క్యారెక్టర్, ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకే ఇలా చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారునటి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు, 9 ఇన్‌స్టాగ్రామ్, 14 'ఎక్స్', 6 ఫేస్‌బుక్ పేజీలతో సహా మొత్తం 29 ఖాతాలను గుర్తించి కేసు నమోదు చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) చట్టంలోని సెక్షన్లు 66సి, 66డితో పాటు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద విచారణ ప్రారంభించారు. ఈ ఘటనపై గతంలోనే రుక్మిణి స్పందించారు. ఆన్లైన్‌లో సర్క్యులేట్ అవుతున్న చిత్రాలు పూర్తిగా ఫేక్ అని, వాటిని ఏఐ టెక్నాలజీతో సృష్టించారని తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో స్పష్టం చేశారు. "ఇలాంటి కంటెంట్‌ను సృష్టించడం, వ్యాప్తి చేయడం బాధ్యతారాహిత్యం. ఇది వ్యక్తిగత గోప్యతకు తీవ్ర భంగం కలిగించడమే" అని ఆమె పేర్కొన్నారు. టెక్నాలజీని మంచి పనులకు వాడాలని, ఇలాంటి హానికరమైన కార్యకలాపాలకు కాదని ఆమె హితవు పలికారు. ఇలాంటి కంటెంట్‌ను ఎవరూ షేర్ చేయవద్దని కూడా విజ్ఞప్తి చేశారు.

రుక్మిణి వసంత్.. 2007లో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాడి ప్రాణత్యాగం చేసిన అశోక చక్ర గ్రహీత, దివంగత కల్నల్ వసంత్ వేణుగోపాల్ కుమార్తె. ఆయన స్ఫూర్తిగానే 'యూరి' అనే బాలీవుడ్ చిత్రం కూడా వచ్చింది. రుక్మిణి తల్లి సుభాషిణి వసంత్ ప్రముఖ భరతనాట్య కళాకారిణి.

## సంపాదకీయం

## సొంత గొంతుకకు ఉరి!

ఒక ఇంజనీర్. ఒక స్వతంత్ర ఆలోచనాపరుడు. సౌర విద్యుత్‌తో నడిచే ఇంట్లో జీవించే సాధారణ మనిషి. పన్నెండేళ్ళుగా తన నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్న ప్రజాప్రతినిధి. అయినా ఓడిపోయాడు. ఎందుకంటే అధ్యక్షుడు చెప్పిన మాట వినలేదు. రుణభారం పెరుగుతుందని హెచ్చరించాడు. అనవసర యుద్ధాలను వ్యతిరేకించాడు. రహస్య ఫైళ్ళు బయటపెట్టాలని పట్టుబట్టాడు. ఇవన్నీ నేరాలయ్యాయి. ట్రంప్ ఆగ్రహం, విదేశీ లాబీల కోట్ల రూపాయలు, కోటీశ్వరుల నిధులు కలిసి థామస్ మాస్సీ అనే స్వతంత్ర గొంతుకను నులిమాయి. అమెరికా ప్రజాస్వామ్యంలో విభేదించే హక్కుకు ఇప్పుడు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తోంది.

అమెరికా రిపబ్లికన్ పార్టీలో ఒక అసాధారణ రాజకీయ దృశ్యం ఆవిష్కృతమైంది. కెంటకీ నాల్గో కాంగ్రెషనల్ జిల్లా నుంచి 2012 నుంచి నిరంతరాయంగా గెలుస్తూ వస్తున్న కాంగ్రెస్‌మన్ థామస్ మాస్సీ ప్రైమరీ ఎన్నికలో ఓడిపోయారు. ఇది సాధారణ ఎన్నికల ఫలితం కాదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా రంగంలోకి దిగి, 3.2 కోట్ల డాలర్ల యుద్ధ నిధితో నడిపిన శిక్షాయాత్ర. ఒక స్వతంత్ర గొంతుకను అణచివేసిన రాజకీయ చరిత్రలో ఇది కొత్త అధ్యాయం. అమెరికా ప్రజాస్వామ్యం ఎప్పుడూ పార్టీ నేతలు కాదు, స్థానిక ఓటర్లు అభ్యర్థులను ఎంచుకుంటారని గర్వపడేది. ఆ వ్యవస్థ ఇప్పుడు వేళ్ళూడిపోతోందా? అనే ప్రశ్న తలెత్తుతోంది. ఈ పరిణామం కేవలం అమెరికా అంతర్గత రాజకీయాల గురించి మాత్రమే కాదు, భారత్ సహా యావత్ ప్రపంచంపై దీని ప్రభావం తీవ్రం!

మాస్సీ ఏ నేరం చేశారు? పార్టీ అధినేత చెప్పిన మాట వినలేదు. ట్రంప్ ప్రతిష్ఠాత్మక "వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు"కు వ్యతిరేకంగా ఓటేశారు. అది జాతీయ రుణభారాన్ని పెంచుతుందని, ద్రవ్యోల్బణానికి దారితీస్తుందని వాదించారు. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైళ్ళను సెన్సార్ లేకుండా విడుదల చేయాలని ద్విపక్ష కూటమికి నాయకత్వం వహించారు. ఇరాన్‌తో పెరుగుతున్న సైనిక సంఘర్షణను వ్యతిరేకించారు. విదేశీ యుద్ధాలు అమెరికా వనరులను హరిస్తాయని హెచ్చరించారు. ఇవన్నీ ఒక రిపబ్లికన్ సూత్రాల ప్రకారమే అనిపించవచ్చు. కానీ ట్రంప్ దృష్టిలో ఇవి విద్రోహం. ట్రూత్ సోషల్‌లో ఆయన మాస్సీని "చరిత్రలో అత్యంత నిరుపయోగమైన, అవిశ్వసనీయమైన రిపబ్లికన్ కాంగ్రెస్‌మన్" అని నిందించారు. రిటైర్డ్ నేవీ సీల్ అభ్యర్థిని ప్రత్యర్థిగా నిలబెట్టారు. మాస్సీ తరఫున ప్రచారానికి వెళ్ళిన లారెన్ బోబెర్ట్ వంటి ప్రముఖ రిపబ్లికన్లను కూడా చావు హెచ్చరికలు జారీ చేశారు. ఈ పోరుపై 3.2 కోట్ల డాలర్లు వెచ్చించారు. అందులో ఒక్క ఏపాక్ (AIPAC) సంస్థ మాత్రమే 90 లక్షల డాలర్ల దాడి ప్రచారాన్ని నడిపింది. మాస్సీ ఇరాన్‌పై సైనిక చర్యను వ్యతిరేకించారని, విదేశీ సహాయ బిల్లులకు వ్యతిరేకంగా ఓటేశారని ఏపాక్ ఆయనను ఇజ్రాయెల్ వ్యతిరేకిగా చిత్రించింది. దీనికి ప్రతిగా మాస్సీ ఏపాక్‌ను విదేశీ లాబీయిస్టులుగా నమోదు చేయాలని బిల్లు ప్రవేశపెట్టారు. ఈ ఎన్నిక విదేశీ లాబీలు అమెరికా చట్టసభ సభ్యులను నిర్దేశించగలవా అనే ప్రశ్నకు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణగా మారింది. మాస్సీ ఓడిపోయారు. సమాధానం వచ్చింది -కనీసం ఇప్పటికి.

ఈ ఓడిపోవడంలో వ్యక్తిగత విషాదం ఉంది. MITలో శిక్షణ పొందిన ఇంజనీర్, లిబర్టేరియన్ తత్వాన్ని ఆచరించే మాస్సీ సౌర విద్యుత్‌తో నడిచే తన స్వయం నిర్మిత ఇంట్లో జీవిస్తారు. టీ పార్టీ ఉద్యమం ద్వారా రాజకీయాల్లోకి వచ్చి, స్థానికంగా విపరీతమైన ప్రజాదరణ సంపాదించారు. తన నియోజకవర్గ ప్రజలకు నచ్చిన విధంగా ఓటేశారు. పార్టీ విప్‌కు కట్టుబడలేదు. రాజ్యాంగ స్ఫూర్తిని అనుసరించారు. అయినా ఓడారు. ఇది కేవలం మాస్సీ ఓటమి కాదు -స్వతంత్ర ఆలోచనకు అమెరికా రాజకీయాల్లో ఇక తావులేదని ఇచ్చిన సందేశం.

లూయిజియానా సెనేటర్ బిల్ కాసిడీ ఇప్పటికే ఇదే పాఠం నేర్చుకున్నారు. 2021లో ట్రంప్‌ను అభిశంసించడానికి ఓటేసిన నేరానికి ఆయన ప్రైమరీలో పరాజితుడయ్యారు. సెనేటర్ లింద్సే గ్రహామ్ తన అనుభవం నుంచి నేర్చుకున్నారు. ట్రంప్‌ను ఎదిరించిన ప్రతి ఒక్కరికీ రాజకీయ మరణమే శరణ్యమని ఆయన ప్రకటించాల్సి వచ్చింది. పార్టీ సభ్యులపై ఒక్క ట్వీట్ ఆగ్రహం, నిధుల కాల్వలు ఆరిపోవడానికీ, జీవితకాల మద్దతుదారులు శత్రువులుగా మారడానికీ సరిపోతుంది. ఇది భారత్‌లో "హైకమాండ్ రాజకీయాలు" చూసినవారికి సుపరిచితమైన దృశ్యమే. పార్టీ అధిష్ఠానాన్ని ధిక్కరించిన నేతలు టికెట్ నిరాకరణకు, రాజకీయ అంచులకు నెట్టివేయబడటాన్ని మనం దశాబ్దాలుగా చూస్తున్నాం. అమెరికా మనలను చూసి నేర్చుకుంటోందా? అనే వ్యంగ్యమైన ప్రశ్న ఇప్పుడు అర్థవంతంగా అనిపిస్తుంది.

రిపబ్లికన్ పార్టీ మరింత కేంద్రీకృత నిర్మాణంగా రూపాంతరం చెందడం ఇప్పుడు సిద్ధాంత చర్చ కాదు, కళ్ళముందు జరుగుతున్న వాస్తవం. ఒకప్పుడు అమెరికా రాజకీయ వ్యవస్థ స్థానిక ఓటర్లకు అభ్యర్థి ఎంపికలో నిజమైన శక్తినిచ్చేది. ఇప్పుడు శ్వేతసౌధం, ప్రభావవంతమైన దాతలు, బలమైన లాబీలు కలిసి ఆ ఎంపికను నిర్ణయిస్తున్నాయి.

ఒక కాంగ్రెస్ సభ్యుడికి ఏ విదేశాంగ విధాన వైఖరి ఉండాలో, ఏ బిల్లుకు మద్దతివ్వాలో అంటూ 90 లక్షల డాలర్ల ప్రచారాన్ని నడిపే ఇజ్రాయెల్ లాబీ సంస్థ ఉన్నప్పుడు, అమెరికా కాంగ్రెస్ నిజంగా అమెరికన్ ప్రజలకు మాత్రమే జవాబుదారీగా ఉంటుందా అనే సందేహం సహజమే. ఈ మార్పు భారత్‌కు ఎందుకు ముఖ్యమో అర్థం చేసుకోవాలి. అమెరికా విదేశాంగ విధానంలో అంతర్గత సమతుల్యత, నియంత్రణలు తగ్గిపోయినప్పుడు, ఆ విధానం ఒక్కరి ప్రాధాన్యాలపై ఆధారపడినప్పుడు దాని స్థిరత్వం, అంచనా వేయగల స్వభావం దెబ్బతింటాయి. బెంగళూరు సాఫ్ట్‌వేర్ పార్కుల్లోని సాంకేతిక నిపుణుల నుంచి నియంత్రణ రేఖపై నిలబడిన జవాన్ వరకు అందరి జీవితాలను ప్రభావితం చేసే అమెరికా నిర్ణయాలు నేడు సంకుచితమైన రాజకీయ వలయంలో రూపుదిద్దుకుంటున్నాయి. రాజకీయ విభేదాలు రెండు పార్టీల మధ్య మాత్రమే కాదు, ఒక పార్టీ లోపలే అభిప్రాయ భేదానికి తావులేకుండా పోవడం ఇది అమెరికా ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న అసలైన సవాలు. మాస్సీ ఓడిపోయారు. కానీ ఆయన లేవనెత్తిన ప్రశ్నలు ఓడిపోలేదు. రుణభారం, విదేశాంగ నిర్ణయాల్లో పారదర్శకత, విదేశీ లాబీల ప్రభావం --- ఇవి సజీవంగా ఉన్నాయి. చరిత్ర అట్టడుగున గుర్తించేది ఒక్కోసారి వర్తమానంలో ఓడిన వారినే అని అమెరికా రాజకీయాలు మళ్ళీ గుర్తు చేస్తున్నాయి.



## శిక్షించడం కాదు, పెంచడం అంటే!

పిల్లాడు గ్లాసు పగలగొట్టాడు. మీరు అరిచారు. పిల్లాడు ఏడ్చాడు. అరగంట తర్వాత మళ్ళీ అదే తప్పు చేశాడు. ఎందుకంటే అరుపు వల్ల అతను భయపడ్డాడే తప్ప --- గ్లాసు జాగ్రత్తగా పట్టుకోవడం నేర్చుకోలేదు. తల్లిదండ్రులు చేసే అతి పెద్ద పొరపాటు ఇదే. శిక్షను క్రమశిక్షణగా భావించడం. నిజానికి క్రమశిక్షణ అంటే పిల్లలు నేర్చుకునే వరకు ఓపిగ్గా చెప్తూ ఉండటం. వారి మెదడు ఇంకా పెరుగుతోందని గుర్తుపెట్టుకోవడం. ప్రేమతో మార్గం చూపించడం. కోపంతో శిక్షించడం కాదు. పిల్లలను మనుషులుగా పెంచాలంటే మొదట తల్లిదండ్రులే మారాలి.

పిల్లలు తప్పు చేశారని అరిచే ముందు ఒక్క క్షణం ఆగండి. వారు తప్పు చేయడం లేదు, నేర్చుకుంటున్నారు. ఆ తేడా అర్థమైన రోజు మీరు మంచి తల్లిదండ్రులయ్యే ప్రయాణం మొదలవుతుంది.

క్రమశిక్షణ అంటే పిల్లలపై పెత్తనం కాదు. మీరు నేర్పాలనుకున్నది వారికి అలవడే వరకు ఓపిగ్గా వేచి ఉండటం. మళ్ళీ మళ్ళీ చెప్పే సహనం కలిగి ఉండటం. భూదేవికి సహనం ఎందుకుంటుందో అర్థమవుతోందా? పిల్లల పెంపకం అచ్చం అలాంటిదే. శిక్షతో దారిలో పెట్టాలనుకుంటే ఫలితం తిరుగుబాటే అవుతుంది, విధేయత కాదు.

పిల్లల మెదడు పెద్దల మెదడు కాదు. ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి వారు నిత్యం సతమతమవుతుంటారు. వేయి ప్రశ్నలు మనసులో మెదులుతుంటాయి. ఇలాంటి దశలో తల్లిదండ్రుల అంచనాలను అందుకోవడం వారికి సాధ్యమయ్యే పని కాదు. అందుకే కోపంగా, బాధగా ఉన్న సమయంలో వారికి లెక్చర్లు ఇవ్వడం పనికిరాదు. ఆ క్షణంలో మంచి మాటలు కూడా గాయాలే చేస్తాయి. మనసు ప్రశాంతంగా మారిన తర్వాతే పిల్లలు మార్గదర్శకత్వాన్ని స్వీకరించగలుగుతారు.

మరో తప్పు.. నిర్ణయాలు రోజుకో రకంగా ఉండటం. ఈరోజు ఏదైతే మెచ్చుకున్నారో, రేపు అదే విషయంపై విమర్శలు గుప్పిస్తే పిల్లలు ఏం నమ్మాలో తెలియక గందరగోళపడతారు. భోజనం అలవాట్లు, బంధువులతో కలిసిపోవడం, బయట ఆడటం ఇలాంటి సాధారణ విషయాల్లో తల్లిదండ్రుల వైఖరి ఒకేరకంగా ఉండాలి. స్థిరత్వంలేని పెంపకం పిల్లల మెదడుపై తీవ్రమైన ఒత్తిడి మోపుతుంది.

అన్నిటిలో ఫస్ట్ రావాలని, మంచి మార్కులు తేవాలని పట్టుబట్టడం నేటి తల్లిదండ్రులు చేసే సర్వసాధారణ పొరపాటు. పిల్లల మెదడు ఇంకా పెరుగుతూనే ఉంటుంది. ఆ దశలో అసాధ్యమైన లక్ష్యాలు రుద్ది, చేరుకోలేదని నిలదీస్తే వారిలో నిరాశ మాత్రమే పెరుగుతుంది, నైపుణ్యం కాదు.

పెంపకం అంటే మిలటరీ ట్రైనింగ్ కాదు, ఆడుతూ పాడుతూ పెరిగే వాతావరణం కల్పించడం. వారి దారిలో నడుస్తూ, మంచి చెడులు సున్నితంగా చెప్పడం. మీరు మృదువుగా ఉంటే పిల్లలూ అలానే ఉంటారు. మీరు సానుకూలంగా స్పందిస్తే వారూ నేర్చుకుంటారు. పిల్లలకు స్వేచ్ఛ అవసరం, కానీ అజమాయిషీ లేకుండా కాదు. ప్రేమ కావాలి, కానీ అది చెడు అలవాట్లను సహించేంత గుడ్డిది కాకూడదు. ఈ సమతుల్యతే మంచి పెంపకం. పిల్లల ముందు అనవసర విషయాలు చర్చించకపోవడమూ అంతే ముఖ్యం. అవి వారి చదువుపైనా, మనసుపైనా నీడ వేస్తాయి.

# సంక్షోభం మన సొంత చేతివాటం!

పదేళ్ల క్రితం ఒక రైతు తన పొలంలో వేరుశనగ వేసేవాడు. మర్నాటి పంటకు పొలం సిద్ధం చేసేటప్పుడు పచ్చిరొట్టను దున్నేవాడు. యూరియా అవసరం పడేది కాదు. నీరూ తక్కువగా సరిపోయేది. ఆ రైతు ఇప్పుడు వరి వేస్తున్నాడు. ప్రభుత్వం చెప్పినట్టు చేశాడు. సబ్సిడీ తీసుకున్నాడు. కానీ అతని బోరు బావి ఇప్పుడు ఆరిపోయింది. ఇది ఒక్క రైతు కథ కాదు. దేశం మొత్తం నడుస్తున్న దారి.



ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం మన వంటగ్యాస్ ధరలను పెంచింది. ఇంధనం ఖరీదైంది. ఎరువుల రవాణా దెబ్బతింది. ఇవన్నీ బాహ్య కారణాలు. మనం చేయగలిగేది పరిమితం. కానీ వాటి పక్కనే మనమే తవ్వుకున్న గుంతలు కూడా ఉన్నాయి. అదే సమయంలో భారతదేశం చరిత్రలో ఎన్నడూ లేనంత తీవ్రమైన వేసవిని అనుభవిస్తోంది. ఎల్నినో కారణంగా రుతుపవనాలపై అనిశ్చితి నెలకొంది. ఇవన్నీ కష్టాలు. కానీ వాటికి తోడు మన స్వయంకృత అపరాధాలు చేరి పరిస్థితిని మరింత దారుణంగా మారుస్తున్నాయి.

ఇటీవల కొలంబియాలో జరిగిన సమావేశంలో 60 దేశాలు శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకుంటామని ప్రతిజ్ఞ చేశాయి. ఆ జాబితాలో భారత్ లేదు. ప్రపంచంలో అతిపెద్ద ఉత్పత్తిదారుల్లో ఒకటైన మన దేశం ఆ వేదికపై లేకపోవడం గమనార్హం.

**జలం హరించే ఇంధన విధానం**

పంటకు నీరు చాలట్లేదని ఒక పక్క అంటున్నాం. మరోపక్క ఆ నీటినే విచ్చలవిడిగా తాగే బయోఇథనాల్‌ను ప్రోత్సహిస్తున్నాం. ఒక లీటరు ఇథనాల్ ఉత్పత్తి చేయడానికి నాలుగునుంచి పదివేల లీటర్ల నీరు కావాలి. ఒక కిలో వరి ధాన్యానికే మూడునుంచి అయిదువేల లీటర్ల నీరు వెచ్చించాలి. మన దేశంలో వాడే మొత్తం సాగునీటిలో సగానికి పైగా వరి పొలాలకే సరిపోతోంది. పైగా పండిన ధాన్యంలో 40 శాతం విదేశాలకు వెళ్తోంది. మరో తొమ్మిది శాతం ఇథనాల్ అవుతోంది. అంటే వరి సాగుకోసం ఇస్తున్న సబ్సిడీ ఎరువులు, విద్యుత్, నీరు, ఇంధనంలో పెద్ద వాటా దేశ ప్రజలకు కాకుండా ఎగుమతి వ్యాపారానికీ, ఇంధన పరిశ్రమకూ దారి మళ్లుతోంది.

ఇక మూడింట రెండు వంతుల యూరియా, నాలుగింట మూడు వంతుల ఫాస్ఫేట్ పంట ఉత్పత్తిగా మారట్లేదు. గాలిలో, నీటిలో కలిసిపోయి వృథా అవుతున్నాయి. ఈ నష్టం ఏడాదికి రూ.1.5 లక్షల కోట్లు దాటుతుందని అంచనా. దేశంలో శాస్త్ర పరిశోధన మొత్తానికి ప్రభుత్వం ఖర్చు చేసే దానికంటే రెండింతలు పొలాల్లో మట్టిలో, గాలిలో కొట్టుకుపోతున్నాయి.

బొగ్గు విద్యుత్కేంద్రాల నుంచి వెలువడే సల్ఫర్ డయాక్సైడ్, ఎరువుల నుంచి వెలువడే అమ్మోనియా రెండూ కలిసి ధూళికణ కాలుష్యంగా మారి మనుషుల ఊపిరితిత్తుల్లోకి దూరుతున్నాయి. ఇవన్నీ విడివిడిగా చూస్తే చిన్న చిన్న లోపాలే. కలిసి చూస్తే ఒక జాతీయ విపత్తు.

**మార్పు సాధ్యమే, కానీ సంకల్పం కావాలి**

పరిష్కారాలు లేవని కాదు. ఉన్నాయి. అమలు మాత్రం కొరవడింది. మొదటిది పప్పుధాన్యాల సాగు పెంపు. ఈ పంటలు వాతావరణ నత్రజనిని నేరుగా భూమిలోకి స్థిరీకరిస్తాయి. యూరియా అవసరం తగ్గుతుంది. నీరు తక్కువగా సరిపోతుంది. ఇప్పుడు దిగుమతి చేసుకుంటున్న 20 శాతం పప్పులను దేశీయంగా పండిస్తే దాని ద్వారా పోషకాహార లోపమూ తగ్గుతుంది. 2025 అక్టోబర్‌లో ప్రారంభించిన పప్పుధాన్యాల స్వయంసమృద్ధి మిషన్ కోసం రూ.11,440 కోట్లు కేటాయించారు. అయినా సాగు విస్తీర్ణం నిరుటితో పోలిస్తే 1.26 శాతమే పెరిగింది. డబ్బు ఉంది, పథకం ఉంది, ఫలితం మాత్రం కనిపించట్లేదు.

రెండవది బయోగ్యాస్, బయోచార్ వినియోగాన్ని పెంచడం. పంట వ్యర్థాలు, పశువుల పేడ, ఇతర జీవ వ్యర్థాలనుంచి కంప్రెస్డ్ బయోగ్యాస్ తయారు చేయవచ్చు. భారత్‌కు దాదాపు తొమ్మిదివేల కోట్ల ఘనపు మీటర్ల సీబీజీ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. ఇది సాధ్యమైతే సహజవాయు దిగుమతులకు స్వస్తి చెప్పవచ్చు. 2025నాటికే 170 ప్లాంట్లు నడుస్తున్నాయి. మరో 300 నిర్మాణంలో ఉన్నాయి. బయోగ్యాస్ మార్కెట్‌లో ఏటా 10 శాతం వృద్ధి కనిపిస్తోంది. ఇది ఆశ చూపుతున్న సంకేతం.

మూడవది సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యం. రసాయన ఎరువులు అదనపు మోతాదుగా వాడటం తప్ప ప్రాథమిక ఎంపిక కాకూడదు. సిఫార్సు చేసిన మోతాదులో సగం వరకు పేడ, బయోచార్ లేదా కంపోస్ట్ ద్వారా భర్తీ చేయవచ్చని నిపుణులు చెప్తున్నారు. కేంద్రం ఇటీవలే పచ్చిరొట్ట ఎరువులను ప్రోత్సహించమని రాష్ట్రాలకు లేఖ రాసింది. కానీ పొలాల్లో రసాయనాల వాడకం తగ్గలేదు.

నాలుగవది ఇథనాల్ కోసం ఆహార పంటలు వాడటం ఆపడం. మొలాసిస్ లేదా ఇతర జీవ వ్యర్థాలకే ఇథనాల్ ఉత్పత్తిని పరిమితం చేయాలి. ఏడాదికి 1800 కోట్ల లీటర్లకు పైగా ఇథనాల్ తయారవుతోంది. ఇందుకు వాడుతున్న పంటలు నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న రాష్ట్రాల్లోనే ఎక్కువగా పండుతున్నాయి. ఆ రాష్ట్రాల్లో భూగర్భజల మట్టాలు మరింత పడిపోతే పదేళ్లలో సాగు అసాధ్యమవుతుంది.


అయిదవది ఎరువుల సమర్థ వినియోగంపై పెట్టుబడి పెంపు. నత్రజని, భాస్వరం పొలాల్లో వృథా కాకుండా ఉండేందుకు అవసరమైన పరిశోధన, మౌలిక సదుపాయాలకు ఐదేళ్లలో పదిరెట్లు ఎక్కువ పెట్టుబడి పెట్టాలి. 2021లో అందుకోసమే ఒక కమిటీ ఏర్పాటైంది. 2024 నాటికి దాని పదవీ కాలం ముగిసింది. సిఫార్సులు బీరువాల్లోనే మిగిలాయి.

**కాగితం మీద పథకాలు, నేలపై సమస్యలు**

2017లో ప్రధాని మోదీ ఐదేళ్లలో ఎరువుల వాడకాన్ని సగానికి తగ్గిస్తామని ప్రకటించారు. అది సాధ్యపడలేదు. పప్పుధాన్యాల మిషన్ ప్రారంభమైంది, పురోగతి మందగించింది. యూఎన్ కమిటీ ఏర్పాటైంది, కాల పరిమితి ముగిసింది. ప్రతిసారీ కథ మొదటికి వస్తోంది.

బాహ్య సంక్షోభాలు వచ్చినప్పుడు మనం చేయగలిగేది పరిమితం. కానీ మన సొంత వ్యవసాయ విధానాల్లో దాగి ఉన్న వైరుధ్యాలను సరిదిద్దుకోవడం మన చేతుల్లోనే ఉంది. నీటి ఎద్దడి మధ్య నీటిని తాగే పంటలకు ప్రోత్సాహాలివ్వడం, ఎరువుల్లో మూడింట రెండు వంతులు వృథా పోయినా చూస్తూ ఉండటం, పర్యావరణ ప్రతిజ్ఞల్లో పాలు పంచుకోకపోవడం. ఇవి విధివల్ల వచ్చిన కష్టాలు కాదు, మన ఎంపికలు.

ఆ ఎంపికలు మారితేనే సంక్షోభం నివారణ సాధ్యం! ■



వచ్చే సంపాదనలో పావలా పక్కనపెట్టి పొదుపు చేయడానికి చాలా క్రమశిక్షణ కావాలి. కానీ -అక్కడితోనే ఆగిపోతే పొదుపు మిగులుతుంది కానీ, సంపద పెరగదు. పొదుపును మదుపుగా మార్చాలంటే -అంతకుమించిన క్రమశిక్షణ, చక్కని వ్యూహం కావాలి. పొదుపు సొమ్మును మదుపుగా మార్చడానికి -వ్యూహాత్మక నిర్ణయాలే ఆధారం. నష్టభయం తక్కువగా ఉండి, అధిక రాబడినిచ్చే మార్గాల్లో పెట్టుబడి పెట్టాలి. అందుకోసం ఆర్థిక నిర్వహణతోపాటు మదుపు సూత్రాలు, మార్కెట్ల స్థితిగతులపై అధ్యయనం చేయడం అత్యవసరం.

-మహాదేవ

**వింతల్లో వింతలు**

## పెళ్లామే కాదు, ఇల్లూ పోయింది!



భార్య విడాకులు అడిగితే భర్త ఏం చేస్తాడు? సర్దుకుపోతాడు, లేదా కోర్టుకు వెళ్తాడు. కానీ పెన్సిల్వేనియాకు చెందిన 48 ఏళ్ళ ఎరిక్ ప్రైర్జా మాత్రం తాగి మత్తులో ఎక్స్‌కవేటర్ ఎక్కాడు. "పెళ్ళి అయిపోయిందంటే ఇల్లూ అయిపోవాల్సిందే!" అని గర్జించి, తన సొంత ఇంటినే కూల్చడం మొదలుపెట్టాడు. లోపల భార్య, ఇద్దరు కూతుళ్ళు ఉన్నారని కూడా పట్టించుకోలేదు. ఇల్లు పగిలిపోయింది, కానీ వాళ్ళు బతికి బట్ట కట్టారు. ఎరిక్ జిమ్ బ్యాగ్ సర్దుకుని పారిపోయాడు --- పోలీసులు పట్టుకున్నారు. విడాకుల కేసు పక్కనపెడితే, ఇప్పుడు విపత్తు సృష్టింపు, అజాగ్రత్త వంటి పలు నేరాలు అతన్ని వేటాడుతున్నాయి.

## స్పోర్ట్స్

## లార్డ్స్ టెస్టుకు ఓపెనర్‌గా 'గే'..

# యువ పేసర్ అరంగేట్రం..!

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో ఆరో స్థానంలో కొనసాగుతున్న ఇంగ్లండ్ స్వదేశంలో న్యూజిలాండ్ తో తలపడుతోంది. మూడు టెస్టుల సిరీస్‌కు సన్నద్ధమైన ఇంగ్లండ్ మంగళవారం తమ జట్టును ప్రకటించింది. లార్డ్స్ స్టేడియంలో జూన్ 4 గురువారం నుంచి మొదలయ్యే తొలి టెస్టుకోసం ఓపెనర్‌గా ఎమిలియో గే ఎంపికయ్యాడు. దేశవాళీలో పరుగుల వరద పారించిన గే ఈ మ్యాచ్‌తో సుదీర్ఘ ఫార్మాట్‌లో అరంగేట్రం చేయనున్నాడు. పేసర్ సోనీ బేర్ కూడా లార్డ్స్ టెస్టుతో ఎంట్రీ ఇచ్చే అవకాశముంది. సొంతగడ్డపై బెన్ స్టోక్స్ సేన న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఇరుజట్ల మధ్య జూన్ 4 న తొలి టెస్టు జరుగనుంది. దాంతో.. ఆనవాయితీ ప్రకారం రెండు రోజుల ముందే ఇంగ్లండ్ తమ తుది జట్టును ప్రకటించింది. స్టోక్స్ సారథిగా 12 మందితో కూడిన బృందంలో ఎమిలియో గే



ఓపెనర్‌గా, సోనీ బేకర్ పేసర్‌గా ఎంపికయ్యారు. టాపర్డర్‌లో క్రాలే, ఓలీ పోప్ స్థానంలో గే, జాకబ్ బెథెల్ బరిలోకి దిగడం ఖాయమనిపిస్తోంది. జోష్ టంగ్, అట్కిన్సన్, ఓలీ రాబిన్సన్‌లలో ఒకరి స్థానంలో బేకర్ కొత్త బంతిని పంచుకునే అవకాశముంది. ఇంగ్లండ్ న్యూజిలాండ్ జట్ల జూన్ 17 న రెండో టెస్టు, జూన్ 25 నుంచి మూడో టెస్టు జరుగనుంది.

ఇంగ్లండ్ తుది జట్టు (తొలి టెస్టు కోసం) : బెన్ డకెట్, ఎమిలియో గే, జాకబ్ బెథెల్, జో రూట్, హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్(వికెట్ కీపర్), బెన్ స్టోక్స్(కెప్టెన్), ఓలీ రాబిన్సన్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్, షోయబ్ బషీర్, సోనీ బేకర్.

# కెప్టెన్‌గా శ్రేయస్.. భువీ రీఎంట్రీ..!

భారత్-ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య తొలిసారి ద్వైపాక్షిక టీ20 సిరీస్ జరుగనుందన్న ఓ వార్త ఇవాళ (జూన్ 2) సోషల్‌మీడియాలో వైరలైంది. ఈ సిరీస్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో న్యూఢిల్లీలో జరుగనుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ చారిత్రక సిరీస్‌లో భారత జట్టు ఎలా ఉండబోతుందోనన్న అంచనాలు ఇప్పటి నుంచే మొదలయ్యాయి. ఈ సిరీస్ కోసం ఐపీఎల్ స్టార్లకు అధిక? అవకాశాలు ఇవ్వవొచ్చని అభిమానులు భావిస్తున్నారు. ఈ అంచనాల ప్రకారం పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు పగ్గాలు అప్పగించే అవకాశం ఉంది. వికెట్‌కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించవచ్చు. వీరిద్దరూ ఇటీవలికాలంలో కెప్టెన్సీ బాధ్యతలను సమర్దవంతంగా నిర్వర్తించడంతో పాటు వ్యక్తిగతంగానూ విశేషంగా రాణించారు. ఐపీఎల్ 2026 పెను సంచలనం, రాజస్థాన్ రాయల్స్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీకి ఈ జట్టులో చోటు దక్కడం ఖాయమని జోరుగా ప్రచారం జరుగుతోంది. అలాగే తాజా ఐపీఎల్ సీజన్‌లో అద్భుతంగా రాణించిన పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్ సింగ్, సాయి సుదర్శన్‌లకు కూడా ఈ జట్టులో చోటు ఖాయమని అనుకుంటున్నారు. మిడిలార్డర్‌లో ఆర్సీబీకి రెండుసార్లు టైటిల్ అందించిన రజత్ పాటిదార్, ముంబై ఇండియన్స్ ఆటగాడు నమన్ ధిర్, ఢిల్లీ విధ్వంసకర బ్యాటర్ అశుతోష్ శర్మ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి.

ఆల్‌రౌండర్లుగా ఆర్సీబీ సంచలనాలు కృనాల్ పాండ్యా, రసిక్ సలాం దార్‌కు చోటు దక్కవచ్చని అంచనా.

బౌలింగ్ విషయానికొస్తే.. ఆర్సీబీ వెటరన్ పేసర్ భువనేశ్వర్ కుమార్ పేరు అందరి నోటా వినిపిస్తుంది. ఈ సిరీస్‌తో అతడు రీఎంట్రీ ఇవ్వడం ఖాయమని అంతా భావిస్తున్నారు. మిగతా పేసర్లుగా సీఎస్‌కే అన్షుల్ కంబోజ్, కేకేఆర్ కార్తీక్ త్యాగి, లక్నో ప్రిన్స్ యాదవ్‌లకు అవకాశం దక్కవచ్చనే అంచనాలు ఉన్నాయి. స్పిన్ బాధ్యతలు రవి బిష్ణోయ్‌కు అప్పగించవచ్చనే ప్రచారం జరుగుతుంది.

**అంచనా భారత జట్టు:**
వైభవ్ సూర్యవంశీ, ప్రభ్‌సిమ్రన్ సింగ్, సాయి సుదర్శన్, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), రజత్ పాటిదార్, ఇషాన్ కిషన్ (వైస్ కెప్టెన్), నమన్ ధిర్, ఆశుతోష్ శర్మ, కృనాల్ పాండ్యా, రసిక్ సలామ్, అన్షుల్ కంబోజ్, కార్తిక్ త్యాగి, ప్రిన్స్ యాదవ్, రవి బిష్ణోయ్, భువనేశ్వర్ కుమార్.

ఇదిలా ఉంటే, ఈ జట్టు అధికారిక జట్టు కాదు. ఐపీఎల్ ప్రదర్శనలు, ప్రస్తుత ఫామ్, జట్టు అవసరాలను ఆధారంగా చేసుకుని రూపొందించిన అంచనా జట్టు మాత్రమే. ఈ సిరీస్‌పై బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన కూడా లేదు. ఇది కేవలం సోషల్‌మీడియాలో ప్రచారం మాత్రమే.

ఈ సిరీస్ విషయాన్ని పక్కన పెడితే.. జూన్ 6 నుంచి భారత్-ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య ఏకైక టెస్ట్ మ్యాచ్, 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరుగనుంది. ఈ సిరీస్‌ల కోసం భారత జట్లను ఇదివరకే ప్రకటించారు.

## రెండో వన్డేలోనూ రెచ్చిపోయిన పాక్ బౌలర్లు




స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో పాకిస్తాన్ బౌలర్లు చెలరేగుతున్నారు. ఈ సిరీస్ తొలి మ్యాచ్‌లో ఆసీస్‌ను 200 పరుగులకే ఆలౌట్ చేసి, ఆతర్వాత సునాయాస విజయం సాధించిన పాక్ జట్టు.. ఇవాళ (జూన్ 2) జరుగుతున్న రెండో వన్డేలోనూ ఆసీస్‌పై పట్టు బిగించింది. లాహోర్‌లోని గడాఫీ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన పాక్.. ఆసీస్‌ను 231 పరుగులకే (9 వికెట్ల నష్టానికి) పరిమితం చేసింది. తొలి వన్డేలో ఐదు వికెట్లతో చెలరేగిన లెఫ్ట్ ఆర్మ్ ఆర్థోడాక్స్ స్పిన్నర్ అరాఫత్ మిన్హాస్ (10-2-27-2) ఈ మ్యాచ్‌లోనూ సత్తా చాటాడు. అరాఫత్‌తో పాటు మరో స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ (10-1-34-2), పేసర్లు షాహీన్ అఫ్రిది (8-1-36-3), హరీస్ రౌఫ్ (10-1-49-2) కూడా రాణించడంతో ఆసీస్ బ్యాటర్లు ఇబ్బంది పడ్డారు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో ఇంగ్లిస్ (51), కెమరూన్ గ్రీన్ (53), మ్యాట్ రెన్షా (43), ఒలివర్ పీక్ (31) మినహా మిగతా బ్యాటర్లంతా చేతులెత్తేశారు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన అలెక్స్ క్యారీ డకౌట్ కాగా.. మరో ఓపెనర్ మాథ్యూ షార్ట్ 15, లబూషేన్ 5, కుహ్నేమన్ 5, నాథన్ ఇల్లిస్ 5 పరుగులకు ఔటయ్యారు.



రుహి సింగ్ యొక్క వైబ్రెంట్ పోర్ట్రే ఫోటోషూట్

# రష్మికపై ప్రేమతో మెడలో ఆర్!





టాలీవుడ్ స్టార్ కపుల్స్ విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నల క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. పెళ్లికి ఉందే ఇద్దరు ఎంతో వైరల్ అయిన జోడీ. వివాహం అనంతరం అదే నెట్టింట సంచలనం సృష్టిస్తున్నారు. తాజాగా ఎయిర్‌పోర్ట్‌లో కలిసి ఉన్న ఓ వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. ఈ వీడియోలో విజయ్ దేవరకొండ మెడలో ధరించిన ఓ స్పెషల్ చైన్, దానికి ఉన్న పెండెంట్ అభిమానుల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తుంది. ఆ పెండెంట్‌పై -=- అనే అక్షరం స్పష్టంగా కనిపిస్తుండటంతో.. నెటిజన్లు దీనిపై భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. విజయ్ దేవరకొండ భార్య రష్మిక మందన్నపై ఉన్న ప్రేమను వ్యక్తపరచడానికి ఆర్ అనే అక్షరం ఉన్న పెండెంట్‌ను ధరించాడని అభిమానులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొందరు నెటిజన్లు దీన్ని విజయ్ దేవరకొండకు సంబంధించిన -మంగళసూత్రం- అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. సాధారణంగా భర్త పేరు వచ్చేలా భార్యలు ఆభరణాలు ధరించడం చూస్తుంటాం. కానీ ఇక్కడ విజయ్ భార్య పేరులోని మొదటి అక్షరాన్ని పెండెంట్‌గా మార్చుకుని మెడలో వేసుకోవడం సరికొత్త -హస్బెండ్ గోల్స్- ను సెట్ చేసిందని అభిమానులు ప్రశంసిస్తున్నారు. ఈ పెండెంట్ వెనుక భార్యపై ప్రేమే కాదు మరో ఆసక్తికరమైన ప్రచార కోణం కూడా ఉందనే చర్చ నడుస్తోంది. విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న జంటగా నటిస్తోన్న తదుపరి చిత్రం పేరు -రణబాలి-. ఈ సినిమా పేరు కూడా -=- అక్షరంతోనే ప్రారంభం కావడంతో? విజయ్ ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా అటు భార్యపై ప్రేమాభిమానాలను, ఇటు సినిమా ప్రమోషన్‌ను ఒకే పెండెంట్‌తో మేనేజ్ చేస్తున్నాడంటూ కొందరు అభిప్రాయ పడుతున్నారు. వివాహం తర్వాత ఈ క్రేజీ కపుల్ కలిసి నటిస్తోన్న మొదటి చిత్రం -రణబాలి- కావడం గమనార్హం. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పీరియాడిక్ డ్రామా 1854 నుండి 1878 మధ్య కాలంలో జరిగిన కొన్ని చారిత్రక అంశాల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. చరిత్ర పుస్తకాల్లో మరుగున పడిపోయిన కొన్ని వాస్తవ సంఘటనలను, లభించిన రికార్డుల ద్వారా ఈ సినిమాలో చూపించబోతున్నట్లు సమాచారం. ఈ చిత్రం సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి -ఆర్- వెనుక ఉన్న అసలు సంగతి తేలాలంటే? విజయ్-రష్మికలో ఎవరో ఒకరు ఓపెన్ అయితే తప్ప ఆ గుట్టు వీడదు. సాధారణంగా ఇలాంటి సూచికలు చాలా మంది సెలబ్రిటీల మెడలో కనిపించడం సహజమే. వాటి గురించి కలిసినప్పుడు ప్రశ్నించినా? ఏమంత ఎగ్జైట్ మెంట్ గా భావించని సమాధానాలే వస్తుంటాయి.



మృణాల్ ఠాకూర్ చిక్ ఇండోర్ లుక్‌లో క్యాజువల్ గ్లామ్‌ని పునర్నిర్వచించాడు

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com